నవభూమి
హైదరాబాద్
04 ఆగస్టు,2025 సోమవారం|పేజీలు:14
www.epaper.navabhoomi.in

# ఎల్బీనగర్-పెద్ద అంబర్ పేట
# ఎలివేటెడ్ కారిడార్

- మంత్రి కోమటిరెడ్డి వెంకటి రెడ్డి పరిశీలన
- రూ.650 కోట్ల వ్యయంతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- హైదరాబాద్-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు
- బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు
- కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 3:** ఈ ప్రాంత ప్రజల ట్రాఫిక్ కష్టాలు నాకు తెలుసు ఎంపీగా ఉన్నప్పుడే ఈ ప్రాంతంలో రోడ్ల అభివృద్ధి కోసం కృషి చేశాను. ఇప్పుడు రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా ఉన్నాను..ఈ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసేందుకు కృషి చేస్తాను సుమారు 650 కోట్ల వ్యయంతో ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేయబోతున్నాం హైదరాబాద్ నుండి విజయవాడ రెండు గంటల్లో చేరుకునేలా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం చేయబోతున్నాం కేంద్ర మంత్రి గడ్కరీని ఈనెల 6న కలుస్తాం. హైదరాబాద్ అభివృద్ధి చేశామంటున్న కేటీఆర్.. ఉప్పల్ నారపల్లి ఫ్లై ఓవర్ ఎందుకు పూర్తి చేయలేదు పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఏమార్చింది..అభివృద్ధి చేయలేదు. బంగారు తెలంగాణ అని అప్పుల తెలంగాణ చేసింది. ప్రజలే దేవుళ్ళుగా మారి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారు. బీసీ రిజర్వేషన్లు కేసిఆర్ బిడ్డకు ఏం పని..10ఏళ్లు ఎందుకు మాట్లాడలేదు బీసీల గురించి. ఎవరెంతో వారికంతా ఇవ్వాలనేది మా ఇందిరమ్మ ప్రభుత్వ విధానం రేషన్ కార్డులు,సన్నబియ్యం,ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం

# నగరంలో ట్రాఫిక్ క్లియర్‌కు
# నయా స్కెచ్

**హైదరాబాద్,నవభూమి:** హైదరాబాద్ నగరం రోజురోజుకూ విస్తరిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచీ ప్రజలు భాగ్యనగరానికి తరలివస్తున్నారు. దీంతో హైదరాబాద్ మహానగరం జనసంద్రంగా మారింది. అంతేకాకుండా నగరంలో వాహనాల రద్దీ సైతం భారీగా పెరిగింది. అటు హయత్ నగర్ నుంచి ఇటు ఇస్నాపూర్ వరకు, ఇటు ఆల్వాల్ నుంచి అటు శివరామపల్లి వరకు నిత్యం రహదారుల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. గంటల కొద్దీ వాహనాలు రహదారులపై నిలిచిపోతున్నాయి. ఇక వర్షం కురిస్తే చెప్పే సంగతే లేదు. ఈ నేపథ్యంలో భాగ్యనగరంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త ప్రాజెక్ట్‌ను తెర మీదకు తీసుకు వచ్చిందంటూ ఒక చర్చ సాగుతోంది.

పర్యాటక శాఖతోపాటు యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (యూఎమ్‌టీఏ) సంయుక్తంగా ఒక ప్రతిపాదన రూపొందించాయి. అందులో భాగంగా హైదరాబాద్‌లోని పలు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో రోప్‌వేలను ఏర్పాటు చేయనున్నారు. తొలి దశలో గోల్కొండ కోట నుంచి కుతుబ్ షాహి టూంబ్స్ వరకు రోప్ వే నిర్మించనున్నారు. అనంతరం ట్యాంక్ బండ్, మీరాలం ట్యాంక్, సంజీవయ్య పార్క్, కొత్వాల్‌గూడ ఎకో పార్క్ వరకు ఈ సదుపాయాన్ని విస్తరించేందుకు ప్రణాళికులు రూపొందిస్తున్నట్లు తెలుస్తుంది.

**ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి..**

అందుకోసం రోప్‌వేలో తీగలపై నడిచే బాక్స్ ఆకారపు వాహనాలను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో బాక్స్‌లో 6 నుంచి 10 మంది వరకు ప్రయాణించవచ్చు. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ నుంచి విముక్తి పొందడంతోపాటు పర్యాటకులు సైతం ఒకే సమయంలో చారిత్రక ప్రదేశాలను సులభంగా సందర్శించవచ్చు. ముఖ్యంగా గోల్కొండ, కుతుబ్‌షాహి టూంబ్స్ వంటి ప్రదేశాల మధ్య ప్రయాణం దాదాపుగా తగ్గుతుంది.

**కొన్ని సవాళ్లు..**

వీటి ఏర్పాటులో కొన్ని సవాళ్లు ఉన్నాయి.. అవేంటంటే ముఖ్యంగా గోల్కొండ కుతుబ్ షాహి టూంబ్స్ మధ్య రోప్ వే నిర్మాణం ఒక సవాల్ అని అంటున్నారు. ఈ మార్గంలో మిలిటరీ పరిధి ఉండటంతో అలైన్‌మెంట్ విషయంలో అధికారులు చర్చలు జరుపుతున్నారు. రక్షణ విభాగం అనుమతులు లభిస్తే.. నిర్మాణం సాధ్యమైనంత త్వరగా ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశముందని చెబుతున్నారు.

ఈ రోప్‌వే ప్రాజెక్టు అమల్లోకి వస్తే.. రెండు లక్ష్యాలు నెరవేరనున్నాయి. పర్యాటకులకు సులభ ప్రయాణం అందించడంతోపాటు ట్రాఫిక్ ఒత్తిడి కూడా తగ్గుతుంది. విదేశీ, దేశీయ పర్యాటకులను సైతం ఆకర్షించే అవకాశముంది.

ఈ సదుపాయం నగర ప్రతీష్టను మరింత పెంచుతుంది. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాలిస్తే.. హైదరాబాద్ పర్యాటక రంగానికి సరికొత్త మలుపు అని చెప్పవచ్చు. అయితే గతంలో ఇదే తరహాలో వరంగల్‌లో రోప్ వే ప్రాజెక్ట్ ప్రతిపాదనలు వచ్చాయి. కానీ అది కార్యరూపం దాల్చలేదన్న సంగతి తెలిసిందే.



# శేరిలింగంపల్లిలో ఘనంగా
# బోనాల ఉత్సవాలు

- పూజలు చేసిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 3:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజిలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయం, శ్రీ మహంకాళి తల్లి దేవాలయాల్లో జరిగిన బోనాల ఉత్సవాలలో ఎంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డిలతో కలిసి పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారంలో గల శ్రీ పోచమ్మ తల్లి గుడిలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పూజలు చేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నానని తెలియచేశారు. నియోజకవర్గం పరిధిలో వాడవాడలా బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయ్యేలా కృషి చేశానని చెప్పారు. బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి అన్ని మతాలవారు అంగరంగా వైభవంగా పండుగలు జరుపుకునేలా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ ఉత్సవాల్లో నాయకులు, మహిళలు, భక్తులు, పాల్గొన్నారు.

# బాలిక కిడ్నాప్

- బాలిక కిడ్నాప్‌ను గంటలో ఛేదించిన బాచ్‌పల్లి పోలీసులు

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒడిశాకి చెందిన 16 ఏళ్ల బాలికకిడ్నాప్. ఫోన్ ద్వారా సమాచారం అందుకొని కొన్ని గంటల వ్యవధిలోనే బాలికను రక్షించిన బాచుపల్లి పోలీసులు ఒడిశా కటక్‌లోని సౌత్ ఆసియా ఉమెన్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తన్వి సింగ్ ఫోన్ ద్వారా బాచుపల్లి పోలీసులకు సమాచారం



# మల్లాపూర్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు: అమ్మవారిని దర్శించుకున్న ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** శ్రావణమాస బోనాల ఉత్సవాల్లో సందర్భంగా ఆదివారం మల్లాపూర్ ఈదమ్మ అమ్మవారి దేవాలయం విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, నెమలి అనిల్,బొంగోని ఉమేష్ గౌడ్, దంతురి రాజు గౌడ్,కోయిగూర బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి ,మెరుపుల బాలరాజ్ గౌడ్, పర్వతాళ్లు, బెల్లం శ్రీనివాస్, సోనీ, రాంపల్లి సాయి,గుడేసా సాయి,టిల్లు,జయంత్,వినేష్ విక్కీ మరియు ఆలయ కామిటి సభ్యులు అచ్చగొని శంకర్ గౌడ్ తీగుల్లా శ్రీనివాస్, యాదగిరి, సతీష్, దేవాలయ కమిటీ సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌నగర్‌లో మహిళ అదృశ్యం

## కేపీహెచ్‌బీ పోలీసులు గాలింపు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3:** హైదర్‌నగర్‌లో ఓ యువతి అదృశ్యమైన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైదర్ నగర్ కు చెందిన గౌని అంజనేయులు కుమార్తె మనోర (28) 3 ఏళ్ల క్రితం ఆలంపురకు చెందిన అంజనేయులును వివాహం చేసుకుంది. భర్తకు కిడ్నీ సమస్య రావడంతో, 2 నెలల క్రితం తండ్రి ఇంటికి తిరిగి వచ్చి వసంతనగర్‌లోని ఓ కళాశాలలో హౌస్ కీపింగ్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తోంది. గత జులై 28 ఉదయం 8 గంటల సమయంలో, ఎప్పటిలాగే సహోద్యోగులతో కలిసి పనికి వెళ్లిన మనోర ఆ రాత్రి ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో తండ్రి గౌని అంజనేయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. అదృశ్యమైన మనోర 5.5 అడుగుల ఎత్తు, నలుపు రంగు పూల డిజైన్ చుడీదార్, గులాబీ రంగు లెగ్గింగ్స్ ధరించి ఉంది. తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలదు. ఆమె ఆచూకీ తెలిసినవారు వెంటనే దర్యాప్తు అధికారి ఎస్సై జి.మణ్యం (ఫోన్: 8712566910)కు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

# హైదర్‌నగర్‌లో గంజా పట్టివేత

## ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3:** విశ్వసనీయ సమాచారం ఆధారంగా కేపీహెచ్‌బీ పోలీసులు డ్రై గంజా తో ఇద్దరిని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైదర్ నగర్ కేపీహెచ్‌బీ కాలనీలోని వాటర్ పంప్ హౌస్ వద్ద, పిల్లర్ నెం.659 సమీపంలో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా, వారు వరుసగా ఏ.శివశంకర్ (22), ఎన్.లక్ష్మణ్ (42) అని గుర్తించారు. మహారాష్ట్రలోని పార్లీ వైజ్ఞానథ్ ప్రాంతం నుండి వినియోగం కోసం 700 గ్రాముల డ్రై గంజా కొనుగోలు చేసి తెచ్చుకున్నట్లు ఒప్పుకున్నారు. గంజాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును ఎస్సై జి.మాణ్యం పర్యవేక్షిస్తున్నారు.

## శిశు హక్కుల పరిరక్షణ కమిషన్ కలిసిన

# ప్రతిష్టాత్మక సంస్థల ప్రముఖ నిపుణుల బృందం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 3:** తెలంగాణ రాష్ట్ర శిశు హక్కుల సంరక్షణ కమిషన్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. పునరావాసం, విద్య, వికలాంగుల శక్తీకరణకు అంకితమైన ఈ నిపుణుల బృందం, కమిషన్ ఛైర్‌పర్సన్ శ్రీమతి సీత దయాకర్ రెడ్డి ని, కమిషన్ సభ్యులు శ్రీమతి వందన గౌడ్, శ్రీమతి అపర్ణా, శ్రీమతి చందన శ్రీమతి సరితని కలిసి ముచ్చటించారు. ఈ సమావేశంలో, వికలాంగ పిల్లల హక్కుల పరిరక్షణ మరియు ప్రోత్సాహంపై కమిషన్ చేస్తున్న కృషిలో భాగస్వామ్యం కావాలన్న ఆసక్తిని బృందం వ్యక్తం చేసింది.

పిల్లల పునరావాసం సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న కార్యక్రమాలలో తమ సహకారాన్ని అందించేందుకు వారు సిద్ధమని తెలియజేశారు. ఛైర్‌పర్సన్ సభ్యులు, బాల హక్కుల పరిరక్షణ, పునరావాసం మరియు సమగ్ర అభివృద్ధి కోసం ఈ నిపుణులు జాతీయ స్థాయిలో అందిస్తున్న విలువైన సేవలను ప్రశంసించారు అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నిపుణులు:డా. ఆర్. శిల్ప మణోగమా, అసోసియేట్ ప్రొఫెసర్, న్యూఢిల్లీ, ఎం. హెడ్ ఆఫ్ యూనిట్, చెన్నై, డా. దత్తాత్రేయ రాయ్, వృత్తి సలహాదారు, రెయుమటాలజీ విభాగం, న్యూఢిల్లీ శ్రీ రాకేశ్ రాజన్, అసిస్టెంట్ డైరెక్టర్, క్షేత్ర శ్రమ ఉపాధి మంత్రిత్వ శాఖ, నేషనల్ కేరియర్ సర్వీస్, శ్రీమతి మమత అగర్వాల్, స్వతంత్ర పునరావాస విద్య నిపుణురాలు, మిస్ పి. హెప్సిబా మాణిక్య లతా, పునరావాస ప్రాక్టీషనర్, ప్రతి పిల్లవాడు సమానంగా అభివృద్ధి చెందేందుకు మరియు న్యాయమైన అవకాశాలను పొందేందుకు రాష్ట్రంలో ఇలాంటి జాతీయ స్థాయి సంస్థలతో సహకారాన్ని కొనసాగించాలన్న దృఢ సంకల్పాన్ని కమిషన్ వ్యక్తం చేసింది.

# మాజీ సైనికుల కుటుంబాలను ఆదుకుంటాం








మోయ్యి సుజాత,మాజీ ఆర్మీ ఆఫీసర్స్ సైనికులు పాల్గొన్నారు.

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3:** మాజీ సైనికుల కుటుంబాలను ఆదుకుంటామని వీర్ రక్ష ఫౌండేషన్ డైరెక్టర్ సుబేదార్ సంతోష్ కుమార్ మాలి తెలిపారు . ఆదివారం వీర్ రక్ష ఫౌండేషన్ డైరెక్టర్ సుబేదార్ సంతోష్ కుమార్ మాలి ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ మరియు ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్గిల్ లో వీర మరణం పొందిన బొల్లారం ఆదర్శనగర్ నివాసి రామ్ చందర్ తల్లి అయిన బాలమణిని ఘనంగా సన్మానం చేశారు .కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న వీర సైనికులకు సన్మానించారు. కార్గిల్ యుద్ధ అనంతరం మరణం పొందిన సైనికుల పిల్లలైనా వికలాంగులకు వితంతువులకు నిరాధారమైన సైనికుల కుటుంబమునకు పెన్షన్ కల్పిస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలియపరిచారు. మొయి సుజాత మాట్లాడుతూ మాజీ సైనికులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారికి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ స్వామి, సంతోష్ కుమార్ మాలి, నీరజ్ దూబే, జర్నీల్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, ఎస్కే పాండే ,స్వర్ణ రెడ్డి,

# వెంకట్‌రెడ్డి నగర్‌లో కురుమ సంఘం భవనం ప్రారంభం

## ■ ప్రారంభించిన ఉప్పల్ నియోజవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** హబ్సిగూడ డివిజన్ లోని అదివారం వెంకట్ రెడ్డి నగర్ లో కురుమ సంఘం భవనం ను మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి గారు,కురుమసంఘం అధ్యక్షులు అల్లం కొమురయ్య,ప్రధాన కార్యదర్శి వనకల్ల వెంకటేష్,కోశాధికారి చేవెళ్లి కిషోర్, చెవళ్ళ మల్లయ్య,గుమ్మల కొమురయ్య, దొడ్డి కొమురయ్య, కొయ్యడ మల్లేష్, దొడ్డి వెంకటయ్య, దొడ్డి సిద్దిమల్లేష్,అల్లం నర్సింహా,ఒగ్గు రత్నయ్య,పల్ల మహేందర్,గుడుగుంట్ల శ్రీశైలం,గుడుగుంట్ల చందు,బాను, భాస్కర్, బంటు సందీప్,గుడుగుంట్ల వెంకటేష్, గుముల నారాయణ,వానకల్ల కొమురయ్య,పల్ల బాలయ్య, గుముల అశోక్,ఒగ్గు జంగయ్య, గుడుగుంట్ల జంగయ్య,గొల్ల కొమురయ్య, గోటికే రామకృష్ణ, గోటికే సత్తయ్య,గుడుగుంట్ల యాదయ్య,గడ్డం రమేష్,వడ్డెపెల్లి



స్వామి,దొడ్డి ముత్యాలు మద మహేష్, కురుమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు

## తులే కలాన్‌లో వైభవంగా బోనాల ఉత్సవాలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 03 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తూలేకలాన్ (పెత్తుల్ల) గ్రామంలో మహంకాళి పోచమ్మ బోనాలు ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ దుస్తులను ధరించి ఆదివారం అమ్మవారికి బోనాలను సమర్పించడంతో పాటు ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. పోతరాజు ఆట పాటల మధ్య యువకులు కేరింతలు కొడుతూ అమ్మవారి ఆలయాలకు చేరుకుని బోనాలను సమర్పించుకుని మొక్కలు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల కార్యనిర్వహక అధ్యక్షులు కోడూరి రమేష్, పెద్ద కుర్మా అచ్చన, మల్లేష్ షెలవోజు, కోడూరి అంజయ్య, పెద్ద గొల్ల ఎర్నగి యాదయ్య, గ్రామస్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత నేత బిట్ల వెంకటేశ్వర్లను పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3 :** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బిట్ల వెంకటేశ్వర్లు ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న దళితనేత వెంకటేశ్వర్లు ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అదివారం నాడు పరామర్శించి ప్రమాదం ఎలా జరిగినది తెలుసుకొని అరోగ్య పరిస్థితి ఎలా వుందని తెలుసుకున్నారు. హైదరాబాదు లో దళితుల హక్కుల కొసం పని చేస్తున్న వెంకటేశ్వర్లు త్వరగా కొలుకొవాలని ఆకాంక్షించారు. అంతకు ముందు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన పర్సనల్ సెక్రటరీ పృధ్వీని పరామర్శించారు. అయన ఆరోగ్య పరిస్థితి పై వెద్యులతో చర్చించి మెరుగైన వైద్యం అందించాలని ఆదెశించారు. ఈ పరామర్శ కార్యక్రమం లో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు

## వెల్లి విరిసిన స్నేహసుమం

**ఖమ్మం నవభూమి ఆగస్టు 3:** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో స్నేహితుల దినోత్సవానికి సంబంధించిన వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కుంటూ ఫ్రెండ్షిప్ బ్యాండ్ ధరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు స్నేహం జీవితానికి ఒక మంచి తోడని స్నేహమే జీవితం గా ఉండే స్నేహితులు ఒకరికొకరు ఎప్పుడు తోడై నేడే ఉంటారని ఆయన అన్నారు

## అభయాంజనేయ స్వామి ఆలయ కమాన్ ప్రారంభం

■ ప్రారంభించిన మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ శాంతినగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమాన్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది.ఆలయ కమాన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు.ఆలయ కమిటీ, కాలనీవాసులతో కలిసి ఆలయ కమాన్ ను రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మన్నే సిద్దిరాములు, ముఖ్య సలహాదారులు కావాలి శ్రీనివాస్,గడ్డం సత్యనారాయణ,ఏవిడి రవేంద్రన్, నడికుడి భాస్కర్, అధ్యక్షులు పబ్బతి వేంకటేష్, ఉపాధ్యక్షులు కొండం రావేందర్ రెడ్డి, తన్నీరు కొండల్ రావు, కోశాధికారి చిన్నరాజు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాదే ఆంజనేయులు, సహాయ కార్యదర్శి బచ్చ నర్సింహా, సంబరం శివ కుమార్, కార్యనిర్వాహన కార్యదర్శి అంబంటి సందీప్, గాదెగోని అజయ్,గువ్వల భరత్ కుమార్,ఆలయ అర్చకులు శ్రీమాన్ రాఘవేంద్ర చార్యులు, వల్లపు సాయి కుమార్,ఈగ అంజన్న, తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవిరెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, పసల లూకాస్,సుధాకర్,నాగిరెడ్డి, అలుగుల అనీల్ కుమార్,కాటేపల్లి విజయ్ కుమార్,అల్వాలా భాస్కర్, జనగాం రామకృష్ణ,కుశంగల సతీష్,లకన్,కాసోజు సత్తి, భీమ్ సేన,కరుణాకర్ రెడ్డి,మౌలానా,మమతా,పుష లత, మంజుల, చంద్రకళ, సబితా, రజితమ్మ, శారదా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకుడు, దార్శనిక నాయకుడు వడ్డేపల్లి నర్సింగ్‌రావు

■ శ్రీశైలంలో నర్సింగ్‌రావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ

■ విగ్రహం ద్వారా ఆయన సేవలు యుగయుగాల పాటు గుర్తుండి ప్రేరణ నివ్వాలి

■ ఆయన చూపిన మార్గం యువతకు ఆదర్శం కావాలి





**కూకట్‌పల్లి: నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3:** ఆల్ ఇండియా వెల్మస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాపారావు ఆధ్వర్యంలో, శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి సన్నిధిలోని పల్నాటి బ్రహ్మనాయుడు బ్లాక్ బి భోజనశాలలో సంఘం వ్యవస్థాపకులు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్‌రావు కాంస్య విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. నర్సింగ్‌రావు సేవలను స్మరించుకుంటూ వారు మాట్లాడుతూ... నర్సింగ్‌రావు సమాజ సేవకుడు, దార్శనిక నాయకుడు. వెల్మకుల అభ్యున్నతికి, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడన్నారు. ఆయన చూపిన మార్గం యువతకు ఆదర్శం కావాలని పేర్కొన్నారు. ఈ విగ్రహం ద్వారా ఆయన సేవలు యుగయుగాల పాటు గుర్తుండి ప్రేరణ నివ్వాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త కురుమయ్య గారి కొండల్‌రావు, వడ్డేపల్లి నరసింహారావు కుమారుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ నవీన్‌రావు, బల్మూర్ వెంకట్, నాయినేని సూర్యారావు, గొట్టిముక్కుల వెంకట్రావు, జూపల్లి సత్యనారాయణ, సుదర్శన్‌రావు, గోనే శ్రీనివాస్‌రావు, రామాంజనేయులు, పొన్నాల రామచంద్రరావు, వెంగల్‌రావు, కూకట్‌పల్లి వాసులు, ఆల్ ఇండియా వెల్మస్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్య ప్రదర్శనలో తెలంగాణ బృందానికి ఘన సత్కారం

■ విజేతలకు అభినందనలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు







**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3 :** కేరళలో జరిగిన అఖిల భారత కూచిపూడి నృత్య ప్రదర్శనలో విజేతలుగా నిలిచి తెలంగాణకు పేరు తెచ్చిన శ్రీ మానస స్కూల్ ఆఫ్ డాన్స్ బృందానికి ఘన సత్కారం లభించింది. కూకట్ పల్లిలోని అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో గురువు కుమారి ప్రణవితో పాటు వారి శిష్య బృందాన్ని సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, అయ్యప్ప స్వామి ఆలయ ఇన్‌చార్జి సుదర్శన్ రావు హాజరయ్యారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ...మీ నైపుణ్యానికి, శ్రమకు, కూచిపూడి నృత్యం పట్ల మీకు ఉన్న అంకిత భావానికి ఈరోజు తగిన గుర్తింపు లభించిందన్నారు. మీరు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందనలు తెలియ జేస్తున్నాను అని ప్రశంసించారు. భవిష్యత్తులో కళాబృందానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్య అతిథుల అభినందనలకు ధన్యవాదాలు తెలిపిన కుమారి ప్రణవి, తమ ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు రాజేశ్వరరావు, సుదర్శన్ రావు ఘనంగా సత్కరించారు. ఈ సన్మానం తమకు మరింత స్ఫూర్తి నిచ్చిందని, కూచిపూడి నృత్యకళకు మరింత కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ మానస స్కూల్ ఆఫ్ డాన్స్ విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు

## కంటోన్మెంట్ అన్నానగర్‌లో శ్రావణమాసం ఘనంగా పోచమ్మ మైసమ్మ బోనాలు





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3:** శ్రావణ మాసపు బోనాల పండుగ సందర్భంగా ఆదివారం అన్నానగర్ చౌరస్తాలోని శ్రీ పోచమ్మ మైసమ్మ దేవాలయానికి హాజరైన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ . బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ మాజీ మార్కెట్ డైరెక్టర్ దేవళ్లపల్లి శ్రీనివాస్ టీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్ షామరెడ్డి దేవ్ రాజ్ కోనయిమన్ను శ్రీను మద్దెల యాదగిరి గౌడ్ కృష్ణుడితో కలిసి

## శ్రీనివాస్‌రెడ్డి మృతి పట్ల వడ్డేపల్లి రాజేశ్వరరావు సంతాపం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3:** ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన్‌దయాళ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.విజయభాస్కర్‌రెడ్డి తండ్రి పి.శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర అస్వస్థత,గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, దీన్‌దయాళ్‌నగర్‌లోని వారి నివాసానికి వెళ్లి పార్థీవదేహం వద్ద ఘన నివాళు లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తన తెలిపారు. కార్యక్రమంలో రామ్మోహన్, సతీష్ గౌడ్, నగేష్, కే.మహేందర్, జి.సాయిలు యాదవ్, సి.సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఖాదర్‌ను పరామర్శించిన టియుడబ్ల్యూజె (ఐజేయు) బృందం

**ఖమ్మం, నవభూమి ఆగస్టు 3:** టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే ఖాదర్ బాబా మాతృమూర్తి షేక్ వలియాన్ బి ఇటీవల మరణించగా సత్తుపల్లిలో ఖాదర్ బాబాని ఆదివారం టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర, జిల్లా నాయకులు కలసి తీవ్ర విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం నగర అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధనచారి ఉన్నారు

# తాడేపల్లి వారి స్వర్ణోత్సవ పెళ్లిరోజు వేడుకలు



**కీసర,ఆగష్టు 03,(నవభూమి న్యూస్):** వివాహ వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకొని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సన్నిధిలో తాడేపల్లి విజయ అబ్బులు దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం జరుపుకున్నారు. ఆదివారం దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని చైతన్య భూమి ప్రాంగణంలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటు వంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 178వ వారం జ్ఞానమాల కార్యక్రమానికి తాడేపల్లి విజయ అబ్బులు ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి స్మరించుకున్నారు. తాడేపల్లి విజయ అబ్బులు దంపతుల అపురూప బంధానికి, ఆదర్శ దాంపథ్యానికి నిలువెత్తు రూపం నాడు ఆ శీతరామచంద్రులు ఈ స్వాతి చంద్రులు ప్రేమకి చక్కటి సన్మానం వీడలేని బంధంలా తెలుగింటి పుతారేకులా అర్ధనారీశ్వరులై ఈ జీవితకాలం




ఆదర్శ దంపతులు గా వుండాలని పలువురు తాడేపల్లి విజయ అబ్బులు 50వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి కే కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు, గౌరవ అధ్యక్షులు అబ్బులు, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, మాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ, కాలనీ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాధాకృష్ణ ,మాల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు దుబాయ్ రాజు, కోశాధికారి చేన్నయ్య , ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, మాల సంఘం కమిటీ సభ్యులు కె.వి రావు, మనోజ్,మాల కుటుంబ సభ్యులు కాలనీ ప్రజలు పాల్గొని వారికి ఆశీస్సులు అందించారు

# బస్తర్‌లో ఖనిజ సంపద దోచుకోవడానికే ఆదివాసులపై దాడులు

### ■ అనారోగ్యంతోనే లీగల్‌గా బయటికి వచ్చాం

**అల్వాల్,నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** బస్టర్ ప్రాంతంలో ఖనిజ సంపదను దోచుకోవడం కోసమే గిరిజనులు ఆదివాసుల పైన దాడులు జరుగుతున్నాయని జననాట్య మండలి సభ్యులు మాల సంజీవ్ స్పష్టం చేశారు. శనివారం యాప్రాల్ అంబెడ్కర్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన అనేక విషయాల పైన స్పందించారు . ప్రధానంగా తన అనారోగ్యం కారణంగా సాధారణ జీవనం గడపడం కోసం లిగల్ గా జూలై 20 న బయటకు వచ్చానని చెప్పారు. భారతదేశంలో ఉన్న ఆదివాసీలకు బయట ప్రపంచం రాజకీయం ప్రజాస్వామ్య విలువలు తెలియని . రాజ్యాంగ పలాలు ఇంకా వారి దరికి చేరలేదని చెప్పారు . ఇంకా వారు ఆచారాలు వ్యవహారాలు మధ్యలోనే జీవనం గడుపుతున్నారని వారిని చైతన్య చేయటంలో సాంస్కృతికపరంగా తమ వంతు కృషి చేశామని చెప్పారు. 1977 - 80 సంవత్సరంలో జననాట్యమండలి ద్వారా పాటలు పాడుతూ ప్రజా చైతన్యం కోసం కృషి చేస్తామని చెప్పారు . ప్రజాయుద్ధనౌక గద్దర్ తో పాటు తాము కూడా భారతదేశం మొత్తం తిరిగి రాష్టాల ప్రాంతాలవారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు . తను ఆర్టీసీలో సాధారణ ఉద్యోగిగా పని చేస్తున్నప్పుడే జననాట్యమండలి కార్యక్రమాలకు ఆకర్షితు నై గత 50 సంవత్సరాలుగా పనిచేస్తూ వచ్చానని చెప్పారు . ప్రధానంగా యాప్రాల్ లో భజన మండలిల ద్వారానే పాటలు పాడడం



నేర్చుకున్నామని యాప్రాల్ , మచ్చ బొల్లారం , అల్వాల్ గొల్లగూడ , ప్రాంతంలోని చాలామంది సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అందులో ప్రధానంగా డోలక్ దయ , డప్పు రమేష్, సుదర్శన్ లాంటివారు తమతో పని చేశారని ప్రస్తుతం వారందరూ అమరులయ్యారని చెప్పారు . అనారోగ్యం కారణంగానే తన సతీమణి పార్వతి అలియాస్ ది ణతో కలిసి లీగల్ గానే బయటకు వచ్చామని చెప్పారు . ఇకముందు కూడా మళ్లీ పని చేసే ఆలోచన లేదని ప్రస్తుతానికి ఆరోగ్యం కుదుటపడడం కోసం వైద్యం తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో రాజ నరసింహ , సీఎల్ యాదగిరి, ఏ పి బాబు, యాప్రాల్ అంబేద్కర్ సంఘం సీనియర్ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగరావు, యాప్రాల్ వాసులతోపాటు అంబేద్కర్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

# 4 రోజుల పాటు కోల్‌కతాలో అంతర్జాతీయ గనులు, లోహాలు, అనుబంధ పరిశ్రమల ప్రదర్శన

**హైదరాబాద్, ఆగస్టు 03( నవభూమి ):** అక్టోబర్ 30 నుంచి కోల్‌కతాలో జరుగనున్న నాలుగు రోజుల అంతర్జాతీయ గనుల, లోహాలు, అనుబంధ రంగాల ప్రదర్శన-సమావేశం (కాంగ్రెస్)లో, భారతదేశం ఇటీవల అర్జెంటీనాలో సంపాదించిన లిథియం బ్లాకులపై కీలక చర్చలు జరుగనున్నాయి. ముఖ్యంగా అరుదైన మట్టి ఖనిజాల వినియోగం, తీయదలచిన అవకాశాలు ఈ కార్యక్రమంలో ప్రాధాన్యం పొందనున్నాయి."మేక్ ఇన్ ఇండియా" లక్ష్యాన్ని ముందుంచుకొని, ముఖ్యమైన ఖనిజాల మైనింగ్ మరియు తయారీ కోసం భారత్‌ను ఓ కేంద్రంగా మార్చే దిశగా ఈ ప్రదర్శన ముందడుగు వేస్తోంది. దీనివల్ల పెట్టుబడులు, దేశీయ పరిశ్రమల వృద్ధికి దారితీసే అవకాశాలు ఉన్నాయి. గతంలో కోల్ ఇండియా అధిపతి ప్రసాద్ ఈ రంగాల్లో భారత నెరుపు భవిష్యత్తుపై చేసిన వ్యాఖ్యలు ఇందులో నేపథ్యంగా నిలుస్తున్నాయి.ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హాజరవడం, అరుదైన మట్టి ఖనిజాల కోసం భారత్ చేస్తున్న గ్లోబల్ అన్వేషణకు ప్రాధాన్యతనిస్తుంది. జె డబ్ల్యూ మారియట్, ఐటీసీ సోనార్, బిస్వా బంగ్లా ప్రాంగణం, సైన్స్ సిటీ మైదానం వంటివి ఈ ప్రదర్శనకు వేదికలు.

**ప్రధాన భాగాలు:**

ఆసియా గనుల సమావేశం ( ఏఎంసీ )
అంతర్జాతీయ గనుల ప్రదర్శన ( ఐఎంఈ )
అంతర్జాతీయ ఉక్కు, లోహాల ప్రదర్శన (ఐఎస్ఎమ్ఈ )
ఉక్కు పరిశ్రమ సమావేశం ( ఐఎస్సీ )

భారత్‌లో ఉక్కు అవసరం ఈ ఏడాది 8%-%9% పెరుగుతుందన్న అంచనాల నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ప్రాధాన్యం పెరుగుతోంది. అర్జెంటీనా, ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకునే లిథియం, కీలక ఖనిజాలు పునరుత్పాదక విద్యుత్ అవసరాల్ని తీర్చేందుకు కీలకం.ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి 875 మిలియన్ టన్నులుగా ఉండగా, 2026 నాటికి అది 900 మిలియన్ టన్నులకు చేరుతుందని అంచనాలు ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కొరత ఉండదని కూడా అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో 25 దేశాల నుంచి 600 మంది ప్రతినిధులు, 600 కంటే ఎక్కువ ప్రదర్శకులు, 100 మంది వక్తలు పాల్గొననున్నారు. ఆస్ట్రేలియా, జర్మనీ, చైనా వంటి దేశాల ప్రత్యేక ప్రాంగణాలు (పెవిలియన్లు) కూడా ఏర్పాటు కానున్నాయి.

## గండిమైసమ్మలో ఆర్‌కె ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం లోని గండిమైసమ్మ లో సింగులూరి రాంబాబు ఆహ్వానం మేరకు ఈరోజు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై ఆర్ కె ఎంటర్ప్రైసెస్ ను ప్రారంభించారు. అనంతరం ఆర్ కె ఎంటర్ప్రైసెస్ యాజమాన్యన్ని శాలువాతో సత్కారించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగూలూరి రాంబాబు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, కొంపల్లి పట్టణ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సాధనందం, యాదిరెడ్డి, ముత్యం రెడ్డి కోటేశ్వరరావు, ఇబ్రహీం ప్రసాద్ రెడ్డి, బాలరాజ్ యాదవ్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆదివారం శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అర్చకుల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు.

అనంతరం ఎచ్ఏఎల్ కార్తికేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,ఎండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్అసోసియేషన్,నిజాంపేట్, దేవభూమి నగర్, సూరారం అరవై గజాలు, షిరిడిహిల్స్ కాలనీవాసులు వారి కాలనిలో గత కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గం ప్రజల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూనియోజకవర్గం అభివృద్ధికి ప్రతినిత్యం పనిచేస్తానని, ప్రజలకు సేవ చెయ్యడం నా కర్తవ్యం అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుంది అని కొనియాడారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు,మహిళలు,కార్యకర్తలు,అభిమానులు,భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# ఆరోగ్యమే మహాభాగ్యం

- కంటోన్మెంట్‌లోని పార్కుల్లో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు కృషి
- కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటర్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3 :** అన్ని వయసుల వారికి ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యం కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు ప్రతిరోజు తమ తమ పరిధిలో వ్యాయామం చేయాలని కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటర్ సభ్యురాలు భాను కా నర్మదా మల్లికార్జున్ తెలిపారు . ఆదివారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని వార్డ్ 2 లో అవంతి కాలనీ లో ఓపెన్ జిమ్ ను కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ప్రారంభించారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో 8 వార్డులో ఐదు ఆరు కాలనీలను కలిపి పార్కుల్లో ఓపెన్ జీమ్ లు ఏర్పాటు చేయడానికి కంటోన్మెంట్ అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కంటోన్మెంట్ లోనే తొలుత తమ కాలనీలో ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం అని,ఈ ఓపెన్ జిమ్ అనేది ఈ కాలనీ వాసుల దీర్ఘకాల కోరిక అని వారు తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ప్రాతిపదికను ఆమోదించి వాటి ఏర్పాటు పట్ల కృషి చేసిన కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .అలాగే ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్ట్ క్రింద కంటోన్మెంట్ లోని 8 వార్డులో 10 ఓపెన్ జిమ్‌లను ప్రారంభిస్తున్నాం అని రాబోయే రోజుల్లో స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో ప్రతి వార్డులో 5 వరకు ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయబోతున్నాం అని ,అలాగే జిమ్ లో ఏర్పాటు చేసే పరికరాల సంఖ్య కూడా పెంచటం జరుగుతుంది అని వారు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డ్ అధ్యక్షులు మందుల శ్రవణ్, మాజీ వార్డ్ అధ్యక్షులు అశోక్ ,సతీష్, శ్యామ్, ప్రశాంత్, మహేష్ చంటి, చరణ్ గార్లు కాలనీ కి సంబంధించి కాలనీ ప్రెసిడెంట్ కేతన, నారు,మధు,నాగేష్,నీలం, ఇకత్ సీమ,భావన,అపర్ణా తదితర కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

## చంద్రగిరి కాలనీ వాసుల సమస్య పరిష్కారానికి కృషి

- కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుకా నర్మద మల్లికార్జున్





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 6వ వార్డ్ లోని చంద్రగిరి కాలనీ ఫేజ్ 1 లో కంటోన్మెంట్ బోర్డ్ నిధులు 15 లక్షల తో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గతంలో బానుక నర్మద బోర్డ్ మెంబర్,వైస్ ప్రెసిడెంట్ గా ఉన్నపుడు నిర్మించినవే ఇక్కడా ప్రస్తుతం ఉన్న డ్రైనేజీలు,రోడ్లు అని గడిచిన 12ఏళ్లుగా ఏటువంటి అభివృధి కి తమ వార్డ్ నోచుకోలేదు అని మళ్లీ తిరిగి బానుక నర్మద నామినేటెడ్ మెంబర్‌గా ఎన్నికయ్యి తమ వార్డ్‌లో అభివృద్ధి పనులనుప్రారంభించడం చాలా హర్షణీయం అని కాలనీవాసులు చెప్పారు .దీని పైన బానుక నర్మద మాట్లాడుతూ తన సొంత వార్డ్ లో అభివృద్ధి పనులను ప్రారంభించడం తనకు చాలా సంతోషంగా ఉంది అని అలాగే రాబోయే రోజుల్లో మన స్థానిక పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ సహకారంతో తమ వార్డ్ లో మరిన్ని అభివృధి కార్యక్రమాలు చేపడతాం అని వారు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డ్ అధ్యక్షులు ప్రతీక్ జైన్ ,బిజెపి సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్ రెడ్డి బిజెపి నాయకులు, కార్యకర్తలు అలాగే కాలనీ కి సంబంధించి గోపాల కృష్ణ, శివకుమార్, మూర్తి, రమేష్, ప్రసాద్, నారాయణ, రవి, పరశురామ్, నరేందర్, రమేష్ బాబు గార్లు తదితర కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

## ఆర్‌కె ఎంటర్‌ప్రైజెస్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తాలో ఎస్ .రాంబాబు నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఆర్ కే ఎంట్రప్రెస్స్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, మైనారిటీ నాయకులు అంజాద్, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అది రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ స్కూల్ రోలింగ్ స్కేటింగ్ విన్నర్స్‌కు మెడల్స్ అందజేసిన బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి






కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3: (నవభూమి ప్రతినిధి) ఇంటర్ స్కూల్ రోలింగ్ స్కేటింగ్ విన్నర్స్కు మెడల్స్ అందచేసిన బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి రవి కాంత్ వంశీ శ్రీరామ్ పాల్గొన్నారు

## నల్లపోచమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డి





మేడ్చల్- ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి) నియోజకవర్గం ఘట్కేసర్ మండలం వెంకటాపురం గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలో మాజీమంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు.

## సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ సినీ నటుడు చిరంజీవి



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు3 : జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖ సినీ నటుడు చిరంజీవి

# చిల్కానగర్ డివిజన్‌లో అభివృద్ధి పనుల శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి,కార్పొరేటర్ బన్నాల

- అభివృద్ధిలో నెంబర్ వన్ చిల్కానగర్ డివిజన్
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి,కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్ లోని పలు కాలనీలో బస్తీల్లో. 1 కోటి 7 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.కళ్యాణ్ పూరిలోని ఇందిరా నగర్,జాహిద్ నగర్ లో బీరప్ప గడ్డలో భూగర్భ డ్రైనేజీ పనులు,ఈస్ట్ కళ్యాణపురిలో బ్యాలెన్స్ కమ్యూనిటీ హాల్ వర్క్ పనులకు,రాఘవేంద్ర నగర్ కాలనీలో,చిల్కానగర్ బొడ్రాయి వెనకాల వీధిలో సిసి రోడ్ల పనులకు,చిలుకానగర్ మరాలా మైసమ్మ ఆలయం వద్ద స్టామ్ వాటర్ డ్రెయిన్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అహర్నిశలు ప్రజలలో ఉంటూ ప్రజలతో మమేకమై బస్తీలలో కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని అభినందిస్తున్నానని కొనియాడారు,అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత నాలుగున్నర సంవత్సరాలలో సుమారు 98 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నుండి చిల్కానగర్ డివిజన్ కి ఎనలేని నిధులు వస్తున్నాయని చిలుక నగర్ డివిజన్ పట్ల వారు ప్రత్యేక చొరవ చూపుతున్నందుకు వారికి అభినందనలు తెలుపుతున్నామని కొనియాడారు, ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున బస్తివాసులు పాల్గొన్నారు

# గోపన్‌పల్లిలో ఘనంగా బోనాల ఉత్సవాలు

- కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో పూజలు
- అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్

**శేరిలింగంపల్లి ప్రతినిధి- నవభూమి, ఆగస్టు 3:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గోపన్‌పల్లిలోని శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రావణ మాస బోనాల ఉత్సవాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి అసెంబ్లీ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, సీనియర్ నాయకులు ఎం.అనిల్ కుమార్ యాదవ్ లతో కలిసి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దాదాపు మూడు వేల మంది భక్తులకు అన్నదానం, ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. శ్రావణ మాసంలో బోనాల పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారని, మన సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు అని, అమ్మవారికి నైవేద్యం సమర్పించి చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని తెలిపారు. ఈ బోనాల ఉత్సవాలు సీనియర్ నాయకులు, కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, బీజేపీ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు









# అమ్మవారి బోనాలు- తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ – ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపల్, ఘనపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి, శ్రీశ్రీశ్రీ మైసమ్మ తల్లి, శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మ వార్ల బోనాల పండుగ తోట్టేల ఊరేగింపు కార్యక్రమం ఈ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ ఆహ్వానం మేరకు బోనాల పండుగకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి , పీర్జాది గూడ మున్సిపల్ మాజీ మేయర్ శ్రీ అమర్ సింగ్ ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ హాజరై అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు అబ్బసాని యాదగిరి యాదవ్,వేముల మమత గౌడ్, బాలగోని నర్సింహా గౌడ్,బద్దం గోపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,గడ్డి అన్నారం మార్కెట్ కమిటి డైరెక్టర్ చిల్కూరి మచ్చేందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్లు వేముల సత్తయ్య గౌడ్,వేముల పరమేష్ గౌడ్,మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,పార్టీ సీనియర్ నాయకులు కవాడి మాధవ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు వేముల రాజు గౌడ్,మాజీ వార్డు సభ్యులు వేముల లక్ష్మయ్య గౌడ్, గుర్జకుంట నర్సింహా, వేముల శంకర్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్,నాయకులువేముల కేశవనాదం గౌడ్,వేముల గోవర్ధన్ గౌడ్,వేముల ప్రకాష్ గౌడ్ వేముల విక్రమ్ గౌడ్,వేముల వినోద్ గౌడ్, వేముల వెంకట్ గౌడ్,కట్కూరి భాను గౌడ్, బత్తులరాజుగౌడ్,యువనాయకులు వేముల అభిషేక్ గౌడ్,వేముల మని శరణ్ గౌడ్,నేతాజీ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కుత్బుల్లాపూర్ – ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్స్ కు చెందిన షేక్ . వాలి, యాదగిరి, అద్బుల్ రజాక్, ఎండి ముంతాజ్, శ్రీను, రాకేష్, రాజేష్, అమన్, ప్రసాద్, నరేష్, స్వాతి, యశ్వంత్ రెడ్డి, నాయుడు, బ్రహ్మ నాయుడు, షఫీ, బి. ఎన్ రెడ్డి, ఖలీల్, ఎండి గౌస్, స్వామి.సంతోష్, శివ, హబీబ్, రాజాచారి, సాయి 200 మంది పైగా వివిధ పార్టీల నాయకులు రాష్ట్ర జాయింట్ కన్వీనర్ టిపిసిసి మైనారిటీ విభాగం సమీర్ ఖాన్ గారి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాకప్పిపార్టీలోకిఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి లయక్, కుత్బుల్లాపూర్ మైనారిటీ వర్కింగ్ చైర్మన్ విభాగం అమీర్ అలీ, ఫరీన్ ఖాన్, గఫ్ఫార్, అజయ్, మహేష్, అజమ్, ఆసిఫ్ ఖాన్, అక్బర్, ఖలీమ్, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నా గారి శ్రీధర్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అంజాద్ పాల్గొన్నారు

# 'అభ్యాసం' అభివృద్ధికి మార్గం

- డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ జీవి ప్రసాద్
- ఘనంగా వర్శిటీ స్నాతకోత్సవం
- 956 మంది విద్యార్థులకు డిగ్రీలు, 21 మందికి బంగారు పతకాలు ప్రదానం






**కుత్బుల్లాపూర్ – ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి), 2025:** అభ్యాసం అభివృద్ధికి మార్గమని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ జీవీ ప్రసాద్ తెలిపారు. ఈ ప్రపంచంలో ఎదుగుదలకు, ప్రభావం చూపడానికి నేర్చుకోవడం అత్యంత అవసరమన్నారు. మహీంద్రా యూనివర్సిటీ నాలుగో స్నాతకోత్సవం బహుదూర్‌పల్లి క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో కలలు, ఆశలతో ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమయంలో ఇతరులతో కలసి పని చేయడం, నేర్చుకోవడం చేయాలన్నారు. అవరోధాలు తొలగించే సముదాయాలను, కార్యాలయాలను నిర్మించాలన్నారు. ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ఒకే దిశగా వలస వెళ్లే పక్షుల్లాకలిసినేర్చుకొనిఎదగాలన్నారు. స్వీయ నమ్మకాలను జయించగల సామర్థ్యంఉందన్నవిశ్వాసంఉండాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళు మనల్నిమనలామారుస్తాయన్నారు. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు రూప శిల్పులే తమ లక్ష్యమని తెలిపారు. మెరుగైన ప్రపంచ నిర్మాణం వైపు అడుగులు వేయాలన్నారు. కరుణ, విమర్శనాత్మక ఆలోచన, నైతికత వంటి విలువలు అలవర్చుకోవాలన్నారు. విశ్వాసం, ఆచరణ అనేవి ప్రపంచాన్ని మార్చగల శక్తివంతమైన సాధనాలన్నారు. విద్యార్థులు విలువలకు కట్టుబడి జీవించాలని కోరారు. సుస్థిరత, సమ్మిళితత్వం, న్యాయం వంటి వాటిపై ఆధారపడిన ప్రపంచాన్ని నిర్మించాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులూ మేదురి మాట్లాడుతూ భవిష్యత్తు విద్య దూరదృష్టి కలిగిన మనస్సుల చేత నిర్వహించబడుతుందన్నారు. వీళ్లు సంప్రదాయాలను సవాల్ చేయగలగాలన్నారు. గొప్పగా కలలు కనాలన్నారు.మహీంద్రాయూనివర్శిటీలో అటువంటి ఆలోచనా శక్తిని పెంపొందిస్తున్నామని చెప్పారు. మా విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం కాకుండా, సరికొత్త ప్రపంచనిర్మాణానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ సంవత్సరం ఎంబీఏ (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, ఎల్ఎల్బీ బాచిలర్ ఆఫ్ లా, ఎంఏ మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్, బీటెక్ నానో టెక్నాలజీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఇది తొలి స్నాతకోత్సవంఅన్నారు.ఈసందర్భంగా మహీంద్రా యూనివర్సిటీ బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యుడు, టెక్ మహీంద్రా సీఈఓ, ఎండీ మోహిత్ జోషి మాట్లాడుతూ విభాగాల మధ్య అనుసంధానం చేసే వాళ్లు,వ్యవస్థలను ప్రశ్నించే వాళ్లు, ఆవిష్కరణలు చేసే వాళ్ల అవసరం అధికంగా ఉందన్నారు. పరిశ్రమలతో సహకారం మరింత బలపడేదిశగాముందుకుసాగుతోందన్నారు. టెక్ మహీంద్రా ఈ విషయంలో భాగం కావడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ స్నాతకోత్సవంలో ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఎడ్యుకేషన్ స్కూల్స్‌కి చెందిన 943 మంది విద్యార్థులకు, 13 మంది పీహెచ్‌డీ స్కాలర్లకు డిగ్రీలు ప్రదానం చేశారు. 21 మందికి బంగారు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా బయోటెక్నాలజీ ల్యాబ్స్‌ను జీవీ ప్రసాద్, ఆనంద్ మహీంద్రా ప్రారంభించారు. సెంటర్ ఫర్ రిస్క్ మేనేజ్‌మెంట్‌ను ఆనంద్ మహీంద్రా ప్రారంభించారు. ఈ స్నాతకోత్సవానికి విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, అతిథులు హాజరయ్యార

# నిజాంపేట్ మున్సిపల్ అధికారులు చిరువ్యాపారులపై దౌర్జన్యాన్ని తగదు

- సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్
- టౌన్ ప్లానింగ్ అధికారులు వైఖరికి నిరసనగా సిపిఐ నిరసన ప్రదర్శన







**కుత్బుల్లాపూర్ – ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** ప్రగతి నగర్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ల టౌన్అ ప్లానింగ్ అధికారులు పేద ప్రజలు, చిరువ్యాపారులు, నోరులేని ప్రజల పై చేసిన దౌర్జనానికి వెతిరేకంగా ప్రగతి నగర్ ఏనుగు బొమ్మల చౌరస్తా వద్ద నిరసన సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నోరులేని పేద ప్రజలు,చిరువ్యాపారాల పై మున్సిపల్ అధికారులు చేసిన దౌర్జన్యని సిపిఐ పార్టీగా పూర్తిగా ఖండిస్తున్నాము అని అన్నారు. ఒక వైపు రత్నదీప్, మోర్ లాంటి సూపర్ మార్కెట్లు రోడ్డు పై ఆడంగా బైక్లు, కార్లు పెట్టిన, వైన్స్ షాప్ల ముందు బైక్లు పెట్టి రోడ్డుకు ఆడంగా పట్టిన మున్సిపల్ అధికారులు పట్టించుకోరు కానీ పేద ప్రజలు, చిరువ్యాపారాలు చెట్టు చాటున ఒకబండి పెట్టుకొని పండ్లు, పువ్వులు అమ్ముకుంటే వారి పై దౌర్జన్యం చేస్తారు అని గుర్తుచేశారు. రాజీవ్ గృహ కల్ప నుండి రాజధాని స్కూల్ కి వెళ్లే దారిలో సర్వే నెంబర్- 90,94 కొత్తగా రోడ్డును ఆక్రమించు కామర్షల్ షాపులు వేశారు అని మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన అటు వైపు చూడటం లేదు అని అన్నారు. కనుక చిరువ్యాపారుల పై వెంటనే ఆపాలని లేని పక్షంలో చిరువ్యాపారులని ఐక్యం చేసి మున్సిపల్ కార్యాలయని ముట్టడిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాస్తగిరి, ఇమ్రాన్, పాషా, రామారావు తదితరులు పాల్గొన్నారు

# పోచమ్మ తల్లి పలహార బండి తొట్టెల ఊరేగింపులో కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** బోనాల పండుగ సందర్బంగా శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో పలారబండి తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బోనాల పండుగ సందర్బంగా ఈ రోజు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ఇందిరా నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయలలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమం లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలన్ క్రిష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, హరియ నాయక్ , రాంచందర్ నాయక్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలి : మాజీ డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో వివిధ దేవాలయ లో నిర్వహించిన భోనాల వేడుకలకు నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు గాజుల సుజాత, రవి కిరణ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, యువ నాయకులు ఆనంద్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల మధుసూదన్ ,పూజారి, కాదరయ్య,సలీం, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**మేడ్చల్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** బోనాల పండుగ సందర్భంగా ఘట్ కేసర్మండలంలోనివెంకటాపురం గ్రామంలోని దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన యువనాయకులు డా,చామకూర భద్రారెడ్డి తదితరులు.



# 42శాతం రిజర్వేషన్ల అమలుకై కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి

■ ఎబిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 3 :**బీసీలు చిరకాలంగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల్లో రాజకీయంగా సమాన వాటాను పొందడానికై కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో ఇచ్చిన డెకరేషన్ మేరకు రిజర్వేషన్లను అందుకునే క్రమంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పెద్దన్న పాత్రను పోషించాలని బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఇందిరాపార్క్ వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా దేశవ్యాప్తంగా కులగరణకు బిజెపి కోనుకోవడం పూనుకోవడం హర్షణీయం అని ఇదే తరహాలో చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు, బడ్జెట్లో బీసీ సబ్ ప్లాన్, కేంద్రంలో ప్రత్యేక బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడానికి ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలన్నారు.. దశాబ్ద కాలంగా బీసీలందరూ చేస్తున్న పోరాటాల ఫలితంగా నేడు అన్ని రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తున్నాయని అన్నారు.. తమ హయాంలో బీసీలకు జరగవలసిన మేలు చేయలేక పోయామనీ , రెట్టింపు వేగంతో బీసీల హక్కులు, అవకాశాల కోసం పాటు పడాలని పార్లమెంటు సాక్షిగా రాహుల్ గాంధీ




ప్రకటించి తన ఉదారతా భావాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల బిల్లును ఈనెల 5,6,7వ తేదీన కేంద్రంగా తలపెట్టిన మహాధర్న కార్యక్రమానికి మద్దతుగా నిలవాలని ప్రభుత్వం నుండి తమకు ఆహ్వానం అందిందనీ, 44 శాతం బీసీల రిజర్వేషన్లు అమలు జరిగే వరకూ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు.. పార్లమెంటులో రాజ్యాంగ సవరణ లేదా రాష్ట్రపతి ఆమోదంతో కూడిన గెజిట్ వెలువడే వరకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు తాము పట్టు వీడేది లేదనీ , విశ్రమించేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, ఉపాధ్యక్షురాలు తాళ్ల భాగ్యలక్ష్మీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్ మహిళ నాయకురాళ్లు పులి పల్పుల జ్యోతి గౌడ్, కొత్తూరి శారద, కొండూరి విజయ తదితరులు పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

■ కూకట్‌పల్లిలో పిల్లలకు ఉచిత దంత వైద్య శిబిరం

■ ప్రత్యేక అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ హిమాయత్ నగర్ శాఖ అధ్యక్షుడు మధు ప్రవీణ్ కుమార్




**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2:** పిల్లల దంత సంరక్షణకు ప్రాధాన్యమిస్తూ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం కూకట్ పల్లిలోని బిజీ బీస్ ప్లే స్కూల్‌లో మెగా ఉచిత దంత వైద్య పరీక్షలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో పాటు యాజమాన్యం, సిబ్బందికి కూడా ఉచితంగా




దంత పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఆరేళ్ల లోపు చిన్నారుల కోసం ప్రత్యేక పరీక్షా విభాగం ఏర్పాటు చేశారు. దంత నిపుణులు పిల్లల దంతాలను పరీక్షించి తగిన సూచనలు అందించడంతో పాటు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. టూత్‌పేస్టులు, బ్రష్‌లు, ఆట వస్తువులు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఈశాన్వి డెంటల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. డాక్టర్ రితేష్, డాక్టర్ జ్యోష్ణ, డాక్టర్ స్రవంతి బృందం సేవలందించారు. పిల్లలలో ఉన్న దంత సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించారు. తల్లిదండ్రులకు దంత ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరించారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి సహకారం అందించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ అధ్యక్షుడు మధు ప్రవీణ్ కుమార్‌కి యాజమాన్యం, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని ఆయన ను ప్రశంసించారు.

# విద్యారంగంలో డిజిటల్ విప్లవం రాబోతోంది

■ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 3:** మధిర నియోజకవర్గం ముదిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ బోర్డ్ తరగతులను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. ప్రజా ప్రభుత్వం డిజిటల్ తరగతుల పైపు వైపు ఆలోచన చేస్తోంది. ప్రజా ప్రభుత్వం విద్య పైన ప్రత్యేక దృష్టిని



# ఖైరతాబాద్‌లోని సైబర్‌సిటీ రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్‌లో చిరంజీవి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం







**ఖైరతాబాద్ ఆగస్టు 03 (నవభూమి ప్రతినిధి)-** చిరంజీవి హాస్పిటల్స్ వాస్క్యులర్ మల్టీ స్పెషాలిటి ఉచిత మెగా ఆరోగ్య శిబిరం -సైబర్‌సిటీ రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్‌లో.చిరంజీవి హాస్పిటల్స్ వాస్క్యులర్ మల్టీ స్పెషాలిటి మెడికల్ క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ కే సంజీవరావు,డాక్టర్ వంశీ కృష్ణ ఎం బి బి ఎస్ అర్థో డాక్టర్ శిల్పా పొన్నాడ ఈ క్యాంప్ లో పాల్గొన్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు క్యాంప్ నిర్వహించారు ఇందులో 150 మంది కి హెల్త్ టెస్టులు చేశారు రెయిన్బో విస్టాస్ ఫేజ్ 2 క్లబ్ హౌస్ , రెయిన్బో విస్టాస్ ఫేజ్ 2 సేవ లాల్ నగర్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. రెయిన్బో విస్టాస్ ఫేజ్ 2 సేవ లాల్ నగర్ బోరబండ వారి ఆధ్వర్యం లో జరిగిందిహమ్యాలర్ మా ప్రత్యేకతలు ల్యాబ్ రేడియాలజీ,ఎందో వాస్యలర్ డయాబెటిక్ ఫుట్, వర్జరీలడ్వాన్స్ మార్యులర్ వీటి,విసీ సర్వీసిస్ డయాబెటిక్ ఫుట్ పోడియాట్రీ, గైనకా,డూమ్స్ వార్డ్స్, ఎం ఈ ఎస్‌ఎ ఎఫ్ డి ఏ ఇటర్‌ఆరీజ్ స్కాన్, డయాబెటిక్ ఫుట్ కంర్ న్యూరోపతి చెస్టింగ్ పా, అలేవర్ సిస్టం, పెడియాట్రిక్స్ హైబ్రిడ్ ఓటీ విత్ క్యాత్ ల్యాబ్,జి హెచ్ ఎం సి పార్క్ ఎదురుగ, రోడ్ నం. 1, కె పి హెచ్ బి కాలనీ, కూకట్పల్లి, హైదరాబాద్, తెలంగాణ- 500072. 95814 99 555, 95421 99 555, 9885771 555 టెస్టుల మెడికల్ క్యాంప్ లోనిర్వహించారు.

# సర్వే నెంబర్ 186లోని ప్రభుత్వ భూమిలో అధికార పార్టీ నాయకులు నిర్మాణంపై రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి

## ఆకులు సతీష్ డిమాండ్

**కుత్బుల్లాపూర్ -ఆగస్టు 3:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ పరిధిలోని సర్వే నె186, బాచుపల్లి డంపింగ్ యార్డ్ పక్కనే నిన్న రాత్రి అధికార పార్టీ నాయకులు రెండు రూములు రెండు బేస్మెంట్లు నిర్మించినట్టు సమాచారం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వైపుప్రజాస్తులు కాపాడుతున్నామని హైడ్రా సంస్థలను ఏర్పాటు చేశామనిచెప్తున్నా,స్థానికంగా అధికార పార్టీ నాయకులై కబ్జాలు చేయడం బహు విచిత్రంగా ఉంది. ప్రజా సంపద దోచుకోవడంలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులుకూడాఅలాగేప్రవర్తిస్తున్నారు. మొన్నటికి మొన్న దుండిగల్ లో ఒక నాయకుడు ప్రభుత్వ భూముల్లో కెళ్ళి రోడ్డు వేయిస్తే నిజాంపేట్ లో మరొక నాయకుడు నిర్మిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న ప్రజా పాలన ఇదేనా. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలనీ ఆకులు సతీష్ డిమాండ్ చేశారు




# అంబేద్కర్ గొప్పతనాన్ని యువతరానికి బోధించాలి

- ప్రజల చైతన్యం కోసమే జ్ఞానమాల కార్యక్రమం
- సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు









**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3 :** ప్రజల చైతన్యం కోసమే జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీనియర్ జర్నలిస్ట్ లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు అస శ్రీరాములు తెలిపారు . ఆదివారం 126 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వాహకులు నానమ్మల కార్యక్రమాన్ని నిర్వహించాలని అయన చెప్పారు . జ్ఞానమాల నిర్వహించడం వల్ల విగ్రహాల వద్ద రక్షణ కూడా ఉంటుందని వివరించారు. అంబేద్కర్ గొప్పతనాన్ని నేటి యువతరానికి బోధించవలసిన బాధ్యత ఉందని అస శ్రీరాములు చెప్పారు. అంబేద్కర్ సమాజంలో నిర్వహించిన పాత్రల గురించి ఆయన దేశానికి అందించిన పటిష్టమైన రాజ్యాంగం గురించి తెలియ చెప్పవలసిన బాధ్యత అంబేద్కర్ వాదులు, మేధావులపై ఉందని అందులో భాగంగానే చైతన్యం కోసమే జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు .

**యాప్రాన్‌లో 81వ వారం జ్ఞానమాల**

అల్వాల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని యాప్రాల్ లో 81 వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ఏప్రిల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగరావు , రాంచందర్ , కే బాలయ్య, వై నర్సింగరావు , ఏపీ బాబురావు , పరమేశ్వర్, బుర్కా కృష్ణ , ఏ శ్రీనివాస్, హరికృష్ణ, బలరాం, సాయిరాజ్, ఆర్ సురేష్, మహేష్, శ్రీలత, హరి లు పాల్గొన్నారు

**కౌకూర్‌లో 80వ వారం జ్ఞానమాల**

ఆదివారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 80వవారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ అంబేద్కర్ వారి డిఎం శ్యామ్ రావు. పేరుపల్లి రాజేష్. ఆర్ విరన్ కుమార్. మహనీయులకు పూల మాలాంకరణచేయగా.( జేబీఎస్) ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల నరసింహ. ట్రెజరర్ మేకల రమేష్. బత్తుల దుర్గా దాస్. తుమ్మల నర్సింగరావు. రవి కామ్లే. మహిళా నాయకురాలు శ్రీమతి జి నాగమణి. డి జయమ్మ. మొదలగువారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు.

**ఆనంద్ బాగ్ చౌరస్తాలో 203 వ వారం జ్ఞానమాలు**

మల్కాజిగిరి మున్సిపల్ ఆనంద్ బాగ్ చౌరస్తాలో 203వ వారు నానమాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాది వెంకట్రావు, కొలిపాక రామ్మోహన్, రాజయ్య, భాను ప్రకాష్, రమేష్, ప్రసాద్, సద్గురులు పాల్గొన్నారు

# శిల్పారామంలో 'జాతీయ చేనేత దినోత్సవం'

- ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 3:** 11వ జాతీయ చేనేత దినోత్సవంను పురస్కరించుకొని మాదాపూర్ లోని శిల్పారామంలో వేడుకలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ టెక్స్ టైల్ శాఖ ద్వారా హ్యాండ్లూమ్స్ డెవలప్మెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వీవర్స్ సర్వీస్ సెంటర్ నిర్వహిస్తున్న ఈ జాతీయ చేనేత దినోత్సవం వేడుకలకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆదివారం ఉదయం ఎత్నిక్ హాలులో ఏర్పాటు చేసిన "నేషనల్ హ్యాండ్లూమ్ డే" ఉత్సవాలను జౌళి శాఖ అధికారి డాక్టర్ అరుణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు, నిఫ్ట్ డైరెక్టర్ మాలిని, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత మగ్గాలను మంత్రి, అధికారులు తిలకించారు. చేనేత కళాకారుల కోసం చేపట్టిన పథకాలను వివరించారు. చేనేత బహుమతులు పొందిన వారిని మంత్రి కిషన్ రెడ్డి, అధికారులు సత్కరించారు. పెన్షన్ అవార్డీ చేనేత కళాకారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

# బాలిక కిడ్నాప్ -సుఖాంతం

**(1వ పేజీ తరువాయి)** ఒడిశా సాహిరా గ్రామానికి చెందిన బాలికను బలవంతంగా బాచుపల్లికి తీసుకువచ్చిన నిందితులు బాధితురాలి ఫోన్ నంబర్ ఆధారంగా స్థలాన్ని గుర్తించిన బాచుపల్లి పోలీసులు కొన్ని గంటల వ్యవధిలోనే బాలికను రక్షించిన బాచుపల్లి పోలీసులు బాలికను సురక్షితంగా సూరారం సఖి సెంటర్‌కు తరలించిన పోలీసులు బాలిక తల్లిదండ్రులకు, ఒడిశా పోలీసులకు సమాచారం అందించిన బాచుపల్లి పోలీసులు నిందితులు పరారీ లో ఉన్నట్లు తెలిపిన బాచుపల్లి పోలీసులు

# బోడుప్పల్‌లో అంగవైభవంగా అమ్మవారి బోనాలు

## అమ్మవార్లను దర్శించుకున్న మాజీమంత్రి మల్లారెడ్డి





**మేడ్చల్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** శ్రావణ మాసం బోనాల పండుగ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ఆలయలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మాల్యే మాల్లారెడ్డి అమ్మవార్లను దర్శనం పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు తీసుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు చేసి, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# డబుల్ బెడ్ వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కావాలి గణేష్ ఆకుల ప్రేమ్ పటేల్ ఆధ్వర్యంలో మెడ్ విజన్ హాస్పటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంప్ నిర్వహించి ఉచిత రక్త పరీక్షలు, దంత పరీక్షలు, ఇసిజి వివిధ టెస్టులు చేసి మందులుఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి,మాజీ ఎంపీపీ చినంగి వెంకటేశం ముదిరాజ్ దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ రెడ్డి దుండిగల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండుగ శ్రీశైలం ముదిరాజ్,జక్కుల గోపాల్ యాదవ్,వాపుల శ్రీనివాస్,బొమ్మల నరేందర్ ముదిరాజ్,పండుగ శ్రీనివాస్, అజయ్, ఆకుల సాయి ఆకుల యశ్వంత్ పటేల్ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది






# ప్రజా సంక్షేమమే నా ధ్యేయం : ఎమ్మెల్యే కెపి వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి కాలనీలలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేయడంతో పాటు పలువురు ఆహ్వాన పత్రికలు అందజేశారు. సాయి గ్రామం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాజులరామారం డివిజన్ సాయి గ్రామం కాలనీలో భూగర్భ డ్రైనేజ్ సదుపాయంతో పాటు కాలనీలోని లోతట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న వర్షపు నీటి ప్రవాహ సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో కాలనీ అధ్యక్షులు అరుణ్ కుమార్ తో పాటుగా కాలనీ వాసులు ఉన్నారు. యండమూరి ఎం. గ్రీనరీ ఆప్షన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోగాజుల రామారం డివిజన్ యండమూరి ఎం.గ్రీనరీ ఆప్షన్స్ కాలనీ నందు అంతర్గత రోడ్లును అభివృద్ధి చేయడంతో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్, కోశాధికారి సుమన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, ఉపాధ్యక్షులు విజయేంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శి శేఖర్ చౌదరి, కోఆర్డినేటర్లు సురేష్, రాజేంద్ర, హరికృష్ణ, సలహాదారుల శివానందన్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, నాయకులు శివా నాయక్, ప్రసాద్, గౌస్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తొలి ప్రాధాన్యతగా పనిచేస్తున్నామని, గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి పరుస్తామన్నారు.

# బోనాల ఉత్సవాలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోనీ నాగుల ఎల్లమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వేద పండితుల ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, బాలాజీ నాయక్, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, సీనియర్నాయకులు దర్శన్ రెడ్డి, ధర్మారెడ్డి, ఆకుల బాబు, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ, మహిపాల్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్లు కామేశ్వర రావు, సోమరాజు, నాయకులు బంటి, బాబీ, ప్రభాకర్ రావు భూషణ్, గోపి, లక్ష్మణ్, కోటయ్య, దిలీపు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అభివృద్ధి చేస్తాం

## ■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రేషన్ షాప్, అంగన్ వాడి సెంటర్ ఏర్పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లసముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించామన్నారు. అంతేకాక నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించామన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రానున్న రోజుల్లో కూడా అన్ని రకాల వసతులను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి 5వ బ్లాక్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫర్జానా సలీమ్,4వ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకట్ రావు, 2వ బ్లాక్ ప్రెసిడెంట్ లజరాస్, జనరల్ సెక్రట్రిస్ రమేష్, షైక్ రఫీ, రాజు, ట్రెజరర్ సలీమ్, చిచ్చా, కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గంట రాము, ప్రభాకర్, నాగరాజు, సూరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ హానీఫ్ భాయ్, నర్సింగ రావు, జాయింట్ సెక్రటరీ పఠాన్ బషీర్ బాషా, డి.రవి, గంగ, తాబాస్మా, యోగి బాబు, ఆర్గనైజర్స్, అనిల్, ఫిరోజ్, ఖాదిర్, హైమ్మద్, వెంకట రమణ,రవి, వినయ్, సలహాదారులు ఎస్.కృష్ణ, తయ్యాబ్ భాయ్, నర్సింహా గౌడ్, సర్దార్ భాయ్, జంగిర్ భి తదితరులు పాల్గొన్నారు

## ఆర్కె ఎంటర్‌ప్రైజెస్ నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 3:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండిమైసమ్మ - మెదక్ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్కె.ఎంటర్ర్పైజెస్ అధినేత రాంబాబు ఆధ్వర్యంలో నూతన కార్యాలయాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, హన్మంత్ రెడ్డి, బాల్ రాజ్ యాదవ్, ఏగుల మహేందర్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, వేణు గౌడ్, నర్సింగ్ గౌడ్, శ్రీశైలం, నవీన్ గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అభయాంజనేయ స్వామి సేవలో బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 3:(నవభూమి ప్రతినిధి):** చింతల్ డివిజన్ శ్రీసాయి నగర్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కోరిక కోర్కెలు నెరవేరుస్తూ అభయాన్నిచ్చే దైవం ఆంజనేయ స్వామి అని, అంజనీ పుత్రుడిదయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి నగర్ కాలనీ వాసులు కర్నెకంటి లక్ష్మణ్, కర్నెకంటి మల్లేష్, కళ్యాణ్ రావు పాటిల్, చిరంజీవి, బాలాజీ, సుబ్రమణ్యం, రమేష్ రెడ్డి, నాయకులు బసవ రాజు, కెపి.వెంకటేష్, శేఖర్ రావు, వరప్రసాద్, డేగ రాము, సాంబయ్య, మురళీ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సామ్రాట్, పంగ రాజు, మెహరున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ నల్ల పోచమ్మ తల్లి బోనాల వేడుక

■ పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్- ఆగస్టు 3:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోనీ ఇందిరా నాగర్ పోచమ్మ తల్లి మరియు రాజీవ్ గాంధీ నగర్ లోని నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగనాయప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ సలీం, తాజా మాజీ కార్పొరేటర్లుఆగంరాజుముదిరాజ్,గాజుల సుజాత, బాలాజీ నాయక్ సుధాకర్, కో-ఆప్షన్ సభ్యులు జ్యోతి సతీష్, బీఅర్ఎస్ జెనరల్ సెక్రటరీ దూసుకంటి వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ, బౌరంపేట్ ప్యాక్ డైరెక్టర్ జీతయ్య, నిజాంపేట యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రావణమాస గడి మైసమ్మ తల్లి బోనాలు

■ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న భక్తులు



**మేడ్చల్,- ఆగస్టు 3:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ పట్టణంలోని శ్రీ గడి మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రావణ మాస బోనాలను అత్యంత భక్తి శ్రద్దల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించు శ్రీ గడి మైసమ్మ తల్లి, శ్రీ కోటగడ్డ మైసమ్మ తల్లి శ్రావణ మాస భవనాలను ఈ సంవత్సరం సైతం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేడ్చల్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఇందుకోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కిలోమీటర్ మేరకు విద్యుత్ దీపాలను అలంకరించారు. గడి మైసమ్మ తల్లి అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. తెల్లవారుజామున నుండే భక్తులు గడి మైసమ్మ దేవాలయం చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులతో గడి మైసమ్మ దేవాలయం కిటకిటలాడింది.కాంగ్రెస్ నేతల ప్రత్యేక పూజలుమేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ పట్టణంలో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ గడి మైసమ్మ తల్లి,శ్రీ శ్రీ శ్రీ కోటగడ్డ మైసమ్మ తల్లి శ్రావణ మాస బోనాల జాతర సందర్భంగా ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్,పెంజర్ల స్వామి యాదవ్,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ చింటు,యూత్ కాంగ్రెస్ నాయకులు పిట్ల లక్ష్మణ్ ముదిరాజ్,బట్టు మధు,ఉదయ్ రెడ్డి,చెవిటి అవినాష్,పెగుడ శ్యాంరావు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాయుద్ధనౌక గద్దర్ రెండో వర్ధంతిని విజయవంతం చేయండి

■ గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవీ సూర్యకిరణ్





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3 :** ప్రజాయుద్ధనౌక గద్దర్ రెండవ వర్ధంతిని 6 ఆగస్టు న రవీంద్ర భారతి హైదరాబాదులో ప్రభుత్వంతో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నామని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్య కిరణ్ తెలిపారు . ఆదివారం యాప్రాల్ అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు ఓల్డ్ అల్వాల్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఇందుకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్వాల్ యాప్రాల్, మచ్చ బొల్లారం, కౌకూర్ ప్రాంతంలో గద్దర్ కు ఎంతో అనుబంధం ఉందని 1992లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కూడా గద్దర్ వచ్చారని సూర్య కిరణ్ గుర్తు చేశారు . అల్వాల్, సుభాష్ నగర్, గొల్లగూడ , ఓల్డ్ ఆల్వాల్ , యాప్రాల్ వాసులందరూ కూడా గద్దర్ కు ఆప్తులని సమావేశానికి కవు లు, గాయకులు, కళాకారులతో పాటు యాప్రాల్ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై గద్దర్ కు ఘనమైన నివాళి అర్పించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యాప్రాల్ , కౌకూర్, ఓల్డ్ ఆల్వాల్ జ్ఞానమాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తా : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సినీ ప్లానెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్వేతా శుభం అపార్ట్మెంట్స్ ముఖద్వారం ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగాకార్యక్రమంశుభసూచకంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా చెట్టును నాటారు.అనంతరంవారుమాట్లాడుతూ. కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో భూగర్భ డ్రైనేజీ, రోడ్డు, తాగునీటి సదుపాయాలను కల్పించామనిఅన్నారు.ఈకార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్వేతా శుభం సొసైటీ చైర్మన్ సృజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుమన్ గార్లపాటి, కోశాధికారి శివారెడ్డి డైరెక్టర్లు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీలో మహిళ గొలుసు లాక్కెళ్లిన ఇద్దరి అరెస్టు: సంగారెడ్డి కంది జైలుకు తరలింపు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3 :** కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ) కాలనీలో మహిళ మెడలోని బంగారు మంగళ సూత్రాన్ని లాక్కెళ్లిన ఇద్దరు కారుడు గట్టిన దుండగులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనతో స్థానికంగా కలకలం రేగింది. వారి వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

**ఘటన వివరాలు :**

గత జూలై 31 ఉదయం 6.20 గంటల సమయంలో భువన విజయా గ్రౌండ్స్ సమీపంలో శ్యామల అనే మహిళ ఇంటి పనులు ముగించుకుని వెళ్తుండగా, ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలోని మంగళసూత్రాన్ని లాక్కుని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేశారు.

**నిందితుల అరెస్టు :**

ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితులను గుర్తించారు. వీరు కర్ణాటక బీదర్‌కు చెందిన మహమ్మద్ నస్రత్ అలీ (50), ఉత్తరప్రదేశ్ ప్రతాప్‌గఢ్‌కు చెందిన ఇర్షాద్ అహ్మద్ (32)గా తేలింది. ఇద్దరూ డ్రైవర్లుగా పనిచేస్తున్నట్లు వెల్లడైంది. నకిలీ నంబర్ ప్లేట్ వాహనాన్ని ఉపయోగించి నేరాలకు పాల్పడిన వీరిపై ఉత్తరప్రదేశ్‌లో హత్య కేసులు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిని కోర్టులో హాజరుపరిచిన అనంతరం సంగారెడ్డి కంది జైలుకు తరలించారు.





# అవయవదానంలో ఆల్ఇండియా టాపర్‌గా తెలంగాణ









**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 3:** గతేడాది 188 మంది డోనర్ల నుంచి అవయవాల సేకరణ 725 మందికి అవయవమార్పిడి జీవన్‌దాన్‌కు అవార్డు అందజేసిన ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా హర్షం వ్యక్తం చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ అవయవదానంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. 2024లో ప్రతి పది లక్షల జనాభాకు దేశంలో సగటున 0.8 ఆర్గాన్ డొనేషన్స్ జరిగితే, తెలంగాణలో ప్రతి పది లక్షల జనాభాకు 4.88 డొనేషన్స్ జరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. అవయవదానంలో ప్రథమ స్థానంలో నిలిచినందుకుగానూ రాష్ట్రానికి నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యు ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ అవార్డు ప్రకటించింది. శనివారం, ఢిల్లీలో జరిగిన జాతీయ అవయవదాన దినోత్సవ వేడుకల కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా జీవన్‌దాన్ ప్రతినిధులకు ఈ అవార్డును అందజేశారు. అవయవదానంలో తెలంగాణ టాపర్‌గా నిలవడం పట్ల రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు. అవయవాలు పాడైపోయిన వ్యక్తుల ప్రాణాలు కాపాడే లక్ష్యంతో ఉమ్మడి రాష్ట్రంలో 2012లో జీవన్‌దాన్ ప్రారంభించామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. పేద, ధనిక బేధం లేకుండా అవసరమైన వారందరికీ అవయవాలు అందేలా ఇటీవలే తోట యాక్ట్‌ను అడాప్ట్ చేసుకున్నామని మంత్రి తెలిపారు. బ్రెయిన్ డెత్ కేసులలో అవయవాలు వృథా పోకుండా, దానం చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అవయవమార్పిడి చికిత్సను అందిస్తున్నామన్నారు. 2024లో 188 మంది బ్రెయిన్ డెత్ డోనర్ల నుంచి, 725 అవయవాలను ఇతరులకు అమర్చి, వారి ప్రాణాలు కాపాడగలిగామని మంత్రి వెల్లడించారు.

# రాజకీయ లబ్ధి కోసం ప్రజా సమస్యలను అడ్డు కోవడం హేయమైన చర్య

## ■ కాంగ్రెస్ నాయకులు నల్లగొప్పుల హరీష్ గౌడ్





**రాజేంద్రనగర్, నవభూమి ఆగస్టు 03-** రాజకీయ లబ్ధి కోసం ప్రజా సమస్యలను అడ్డుకోవడం హేయమైన చర్యని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ ఒకటవ వార్డు గంధంగూడలో ఎస్టిపి ప్లాంట్ నిర్మాణాన్ని నిలిపివేయాలని నెల రోజుల క్రితం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి స్థానిక కాలనీవాసులు మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేసంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ప్లాంట్ ను జనావాసాలకు దూరంగా ఉండాలని ఆదేశించడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన అధికారులు సమస్యని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఐతే త్వరలోనే సమస్య ను పరిష్కరించి జనవాసాలకు దూరంగా ప్లాంట్ ను నెలకొలుపు తామని కలెక్టర్ కూడా స్పందించడం జరిగిందన్నారు. కానీ టిఆర్ఎస్ పార్టీ రాజకీయ లబ్ధి కోసం కొంతమంది స్థానిక నాయకులు ఈరోజు హంగామా చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. చిత్తశుద్ధి ఉంటే సమస్య పునరావృతమైన వెంటనే స్పందించి సంబంధిత శాఖ అధికారులకు మెమొరండాలు ఇచ్చి నిరసనలు తెలియజేయాలి కానీ సమస్య పరిష్కారం అయినదని తెలుసుకొని రాజకీయంగా అది వారి విజయంగా మలుచుకోవడానికి ఈరోజు కొంతమంది కిరాయి మనుషులను పెట్టి ర్యాలీ తీయడం ఎంత వరకు సమంజసం అన్నారు. రాజకీయంగా ఎమ్మెల్యే ని ఎదుర్కోలేక వారిపై సంబంధంలేని వ్యాఖ్యలు చేయడం వారి అనాలోచిత మనస్తత్వాన్ని అద్దం పడుతుందన్నారు. ఎమ్మెల్యే స్పందించిన విషయం ఇదివరకే పలు పత్రికలలో ప్రచురితమైనప్పటికీ ,దానిని బేఖాతరు చేస్తూ ఎమ్మెల్యే స్పందించలేదు అని నిర్లక్ష్యపు మాటలు మాట్లాడి రాజకీయ పబ్బం గడుపుకుంటున్న నాయకులకు ఈ కార్యక్రమం చెంపపెట్టు లాంటిదన్నారు. దయచేసి మీరు రాజకీయంగా ఎదుర్కోలేక ఇటువంటి పనికిమాలిన కార్యక్రమాలు చేస్తూ.. ప్రజలలో ఉన్న ఆ కొంచెం నమ్మకాన్ని కూడా పోగొట్టుకోకండి అని స్థానిక లీడర్లకు తెలియజేస్తున్నాను అన్నారు. ఎప్పుడు ధర్నా చేయాలి? అనే కనీస అవగాహన లేకపోవడం మీకు రాజకీయం మీద ఉన్న అవగాహనను తెలియజేస్తుందన్నారు. దయచేసి ఇప్పటికైనా ఏదైనా కార్యక్రమం చేసే ముందు దానికి సంబంధించిన పూర్వపరాలు తెలుసుకొని, సమస్య మీద అవగాహన పెంచుకొని ,చేస్తే గౌరవంగా ఉంటుంది అన్నారు. లేదంటే ఇటువంటి పెయిడ్ ఆర్టిస్టులతో చేసే కార్యక్రమాలు విఫలమవ్వవడమే కాకుండా సమాజంలో మీకున్న కాస్తంత గౌరవం కూడా పోయి రాజకీయ సన్యాసం తీసుకోవాల్సి వస్తుందన్నారు.

# నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 3 :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు నాగసాయి-గాయత్రీదేవిలను ఆశీర్వదించారు.ఖమ్మం నగరానికి చెందిన డాక్టర్ బోడేపుడి శ్రీనివాసరావు-జ్యోతి దంపతుల కనిష్ఠ కుమారుడు నాగసాయి పెళ్లి పల్నాడు జిల్లా నాదెండ్ల వాస్తవ్యులు చాగంటి నారాయణస్వామి-కుసుమకుమారి దంపతుల ప్రథమ పుత్రిక గాయత్రీదేవితో గత నెల 30వతేదీ రాత్రి గుంటూరు రింగ్ రోడ్డు సమీపాన ఉన్న శుభమ్ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం రాపర్తి నగర్ వద్ద ఉన్న ఉషా హరి కన్వెన్షన్ హాలులో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన విందుకు ఎంపీ రవిచంద్ర తన కుమారులు వద్దిరాజు నిఖిల్ చంద్ర, వద్దిరాజు నాగరాజు,సన్నిహితులు ఆకుల గాంధీ,ఇనుగుర్తి వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులతో కలిసి హాజరై నూతన వధూవరులు నాగసాయి - గాయత్రిదేవీలకు ఆశీస్సులు అందజేసి,వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# లలితకళ సమాఖ్య, హైదరాబాద్ సర్వత్ర గుర్తింపు పొందిన ప్రముఖులకు 'సువర్ణ కంకణ ధారి' అవార్డు ప్రదానం

**హైదరాబాద్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** హైదరాబాద్ 3 ఆగస్ట్ 2025 విడుదల చేసిన వారు: లలితకళ సమాఖ్య, హైదరాబాద్ సర్వత్ర గుర్తింపు పొందిన ప్రముఖులకు "సువర్ణ కంకణ ధారి" అవార్డు ప్రదానం విద్యా విభవ సరస్వతి అవార్డుతో డా. లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి సత్కారం హైదరాబాద్‌లోని లలితకళ సమాఖ్య ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు "సువర్ణ కంకణ ధారి" పురస్కారాలు అందజేశారు.









# సకినాల సమ్మయ్య ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జిఎంకు వినతిపత్రం

**రుద్రంపూర్ ఆగస్టు 3 నవభూమి:** ఆగస్టు 6న జరగబోయే ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఏరియా కి ప్రత్యేక నిధులు కేటాయించాలని సింగరేణి బీసి, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 6 ఆగస్టు 1934న మారుమూల గ్రామాన హనుమకొండజిల్లా అక్కంపేటలో జన్మించారు

# చుండూరు దళితుల ఊచకోతకు 34 ఏళ్లు-

## అరుణ్ కుమార్ ప్రబుద్ధ భరత్ ఇంటర్నేషనల్-సామాన్యకర్త

**హైదరాబాద్ - ఆగష్టు 3:(నవభూమి ప్రతినిధి)** వికలాంగులకు 6000 పెన్షన్ ఇచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి - మొక్కా ఉపేందర్ ఎంఎ ఎకనామిక్స్ తెలుగు ఎంఎం పిహె డి ముఖ్య సలహాదారు, అర్బన్ లోకల్ బాడీస్ ఫిజికల్లీఛాలెంజ్డ్పర్సన్స్అసోసియేషన్, తెలంగాణప్రబుద్ధభారత్ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 225వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా మొక్కా ఉపేందర్ ఎంఏఎకనామిక్స్ తెలుగు ఎంఏ ఎండి పిహెచ్ డి ముఖ్య సలహాదారు, అర్బన్ లోకల్ బాడీస్ ఫిజికల్లీ ఛాలెంజ్డ్ పర్సన్స్ అసోసియేషన్, తెలంగాణ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మొక్కా ఉపేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు ఒక వర్గానికి చెందిన వారు కారు, భారత దేశం లో ఉన్న సబండ వర్గాలకి చెందిన వారు. డా. బాబాసాహెబ్ తప్ప భారత దేశానికి ఏ ఒకరు కూడా ఇలాంటి అద్భుతమైన రాజ్యాంగాని రచించలేకపోయేవారు. ప్రపంచ మేధావి అయినా డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ 18 డిగ్రీలు చదివి, ప్రపంచంలో ఉన్న 60 దేశాల రాజ్యాంగాలు చదివి మన భారతదేశా పరిస్థితులకు అనుగుణంగా భారత రాజ్యాంగాని లింకించడం వల్లనే ఈరోజు భారత దేశం శాశ్యశాలమంగా ఉంది అని తెలియజేసారు. ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు. అంబెడ్కర్ మహిళల బాగు కోసం పటు పడిన వ్యక్తి. యువత మొత్తం డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ ఆలోచన విధానం అనుగుణంగా కుల, మతాల, ప్రాంతాల, లింగ వివక్ష లేకుండా ప్రబుద్ధ భరత్ నిర్మాణానికి పాటుపడాలని కోరారు. అందరూ కూడా అంబెడ్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలి అని పిలుపునిచ్చారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

6 ఆగస్టు 2025 నాటికీ చుండూరు మారణకాండ జరిగి 34 సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా ఈరోజు మృతువీరులకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుండూరు మారణకాండ ని ఎలా జరిగింది అని మీసాల అరుణ్ కుమార్ గారు వివరించారు. 1991 ఆగస్టు 6న చుండూరులో ఏం జరిగింది..? కారంచేడు దళితుల ఊచకోతలో కమ్మ సామాజికవర్గం వారు పాల్గొంటే. చుండూరు ఊచకోత పూర్తిగా రెడ్డి సామాజికవర్గం పెద్దల చేతుల మీదుగా సాగింది, తెనాలి మండలంలోని చుండూరు పరిసర ప్రాతంలో రెడ్ల ఆధిపత్యం అధికంగా ఉంటుంది. అక్కడ దళితులు కూడా బాగా చదువుకుని ఉద్యోగాలు పొందుతున్న సమయం అది, రవి అనే దళిత కుర్రాడు పీజీ చదువుకున్నాడు, ఓ రోజు సినిమా హాల్లో ముందు కూర్చున రెడ్డి సామజిక వర్గానికి చెందిన వ్యక్తి కి దళితుడి కాలు తాకడం తో గొడవ మొదలయింది. కుర్రి శ్రీనివాసరెడ్డి, రవితో గొడవపడ్డాడు. కులం పేరుతో దూషించాడు, బాగా చదువుకున్న దళిత యువకుడైన రవి తిరగబడ్డాడు. శ్రీనివాసరెడ్డికి ధీటుగా సమాధానం చెప్పాడు, దాన్ని తట్టుకోలేకపోయిన రెడ్డి సామాజికవర్గం అంతా కలిసి రవి బంధువుల ఇళ్లపై దాడి చేశారు. రవి ఆచూకీ చెప్పాలన్నారు. రవి చుండూరు పక్కనే ఉన్న పెద్దగాజుల పల్లె అనే గ్రామంలో బంధువుల ఇంట్లో దలదాచుకున్నాడు. పట్టుకున్న రెడ్డి సామాజికవర్గం నేతలు కొట్టుకుంటూ చుండూరు తీసుకువచ్చారు. పంచాయతీ పెట్టి జరిమానా విధించారు. దళితులను ఊరిలో పని చేయకుండా బహిష్కరించారు. 1991లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. సహజంగానే రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నారు. దళితుల గ్రామ బహిష్కరణ వివాదం రేగి, ఉద్రిక్తతలు ఏర్పడినా, రెడ్లు ఉన్న ప్రాంతాల్లోనే పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయించారు. అయితే దళితులపై ఏదో విధంగా దాడి చేయాలన్న ప్లాన్ను మాత్రం మరో విధంగా అమలు చేశారు.ఎంత దారుణంగా చంపారంటే. ఊచకోత ఘటన జరగడానికి రెండు రోజుల ముందు రాజబాబు యువకుడ్ని అమ్మాయిని ఏడిపించాడంటూ తీవ్రంగా కొట్టారు గొడవలు అవుతాయంటూ దళిత వాడను పోలీసులు నిర్బంధించేలా చేశారు. తర్వాతి రోజు.. మరో వ్యక్తిని గాయపరిచారు. అతన్ని చూసేందుకు దళితులంతా వెళ్లారు. సీఐగా ఉన్న వ్యక్తి సాయంతో అలా గాయపడిన వ్యక్తిని పరామర్శించడానికి వెళ్తున్న వారిని బృందాలుగా ఏర్పడి, ఇచనుపరాడ్లు, కత్తులు, గొడ్డళ్ళతో వేటాడారు. దేవరపల్లి జయరాజు, మాంద్రు రమేష్, రూబేను, జాలాది ఇమ్మానుయేలు, జాలాది ముత్తయ్య, మల్లెల సుబ్బారావులను చంపేశారు. జాలాది ఇమ్మానుయేలు మృతదేహం మీద పదుల సంఖ్యలో కత్తిపోట్లు ఉన్నాయి. ముత్తయ్య బ్రతికి ఉండగానే చేయి నరికి శరీరం నుండి వేరు చేసి పారేశారు. జాలాది ఐసాక్, రాజమోహన్ అనే దళితుని శవం తుంగభద్ర కాలువలో దొరికింది. పంట కాలువల్లోనే పలువురు మృతదేహాలు దొరికాయి. విచిత్రం ఏమిటంటే అక్కడ అలాంటి ఘటనలు ఏమీ జరగలేదంటూ బుకాయించి కేసు కూడా నమోదు చేయలేదు.. ఆగస్టు7 న మూడు శవాలు దొరికిన తరువాత మాత్రమే పై స్థాయి పోలీసు యంత్రాంగం ముందుకు కదిలింది. దేశవ్యాప్తంగా కలకలం రేపడంతో %ూజ ూ% చట్టం ప్రకారమే ప్రత్యేక కోర్టు చుండూరులో ఏర్పాటు చేయాలని 107 మంది ఎంపీలు ఉద్యమించారు. ఫలితంగా 1993లో ప్రత్యేక కోర్టు ఏర్పాటైంది. మొత్తం 219 మంది మీద 12 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసారు. 16 ఏళ్ళ తరువాత జులై 31,2007 న ప్రత్యేకకోర్టు 123 మంది మీద



సాక్ష్యాలు లేవని విడుదల చేసి కేవలం 21 మందికి జీవిత ఖైదు, 35 మందికి ఒక సంవత్సరం శిక్షతో తీర్పు చెప్పారు. తీర్పుపై మళ్లీ నిందితులు హైకోర్టులో అప్పీల్ చేసుకున్నారు. ఆఖరికి ఘటన జరిగిన 23 సంపత్సరాలకు, 22 ఏప్రిల్ 2014, ఎల్. నరసింహ రెడ్డి, ఎం. ఎస్. కే. జైస్వాల్ లతో కూడిన హైకోర్టు ధర్మాసనం సరైన సాక్ష్యాలు లేవని. అందర్నీ నిర్దోషులుగా విడుదల చేసింది. మేకలను బలి ఇస్తారు గానీ, పులులను కాదు : అందుకే అందరూ పులిలా జీవించండి అని బాబాసాహెబ్ గారి మాటలు గుర్తు చేశారు, భారతదేశంలో మరోసారి దళితుల పై ఎలాంటి దాడులు జరగకూడాదు అంటే దళిత బహుజనులు అందరూ ఒక తాటి పైకి వచ్చి, ఓటు చైతన్యం తీసుకొచ్చి బహుజన రాజ్యాధికారం సాధిస్తేనే అది పునరావృతం కాకుండా వుంటది అని తెలియజేసారు అరుణ్ కుమార్ప్రబుద్ధ భరత్ ఇంటర్నేషనల్-సామాన్యకర్త. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్.ఈ రోజు సూక్తి ఇ.విష్ణు చెప్పారు : మనం సాంఘిక, రాజకీయ హక్కులతో కూడిన సమానత్వం కోసం పోరాడాలి. పోయిన హక్కులు తిరిగి పొందటానికి ప్రార్ధనలు, బతిమాలాటలు పనికి రావు. పోరాడి తెచుకోవాల్సిందే. నోరు లేని మేకల్ని బలిస్తారు కానిసింహాలను బలివ్వరు అని అంబెడ్కర్ మాటలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో మేకల దాస్అంబేద్కర్ యువజన సంఘం కె. నర్సింగ్ రావు, కె. సత్యం, ఇ.శ్రీనివాస్ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం మీసాల రాజేష్ కుమార్ అధ్యక్షుడు, ఎస్ సెల్, బిఆర్ ఎస్, పోచారం మునిసిపాలిటీ, జి.అంజయ్య, కృష్ణం రాజు, సి.నిఖిల్, జె అఖిల్, వివేక్, శివ కృష్ణ, లలిత్ తదితరులు పాల్గొన్నారు.





## కేసీఆర్, హరీష్‌రావు, ఈటలపై క్రిమినల్ చర్యలకు సూచన



**హైదరాబాద్ – ఆగస్టు 3:(నవభూమి ప్రతినిధి)** కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై అధికారుల కమిటీ ఇవాళ(ఆదివారం) అధ్యయనం చేసింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు అధికారుల దృష్టికి వచ్చాయి. సమగ్ర వివరాలతో నివేదికను కేబినెట్ ముందు అధికారుల కమిటీ ఉంచనున్నారు. అధికారుల కమిటీ నివేదికపై రేపు(సోమవారం) తెలంగాణ కేబినెట్‌లో చర్చించనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్ పాత్రపై పీసీ ఘోష్ కమిషన్ ఫోకస్ చేశారు. కేసీఆర్ నిర్ణయాలకు గుడ్డిగా ఆమోదం తెలిపినట్లు కమిషన్ గుర్తించింది. సమగ్ర విశ్లేషణతో నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు అధికారుల కమిటీ. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగస్వామ్యమైన అందరి గురించి నివేదికలో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు. కేసీఆర్, హరీష్‌రావు, ఈటల పాత్రపై బాధ్యులందరిపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలని పీసీ ఘోష్ కమిషన్ సూచించారు. రేపు(సోమవారం) తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. అయితే, కేబినెట్ ముందుకు కాళేశ్వరం కమిషన్ నివేదిక రానుంది. ఇవాళ(ఆదివారం) సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. ఆదివారం సాయంత్రం అధికారుల కమిటీతో మంత్రి ఉత్తమ్ సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. కమిషన్ నివేదికపై ఇప్పటికే అధికారుల అధ్యయనం పూర్తి అయింది. ఈరోజు సాయంత్రానికి పూర్తిస్థాయిలో నివేదిక పూర్తి చేశారు. కమిషన్ నివేదికపై కేబినెట్ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.

## నేడు టాలీవుడ్‌లో షూటింగ్స్ బంద్



**హైదరాబాద్ – ఆగస్టు 3:(నవభూమి ప్రతినిధి)** తెలుగు ఫిలిం ఫెడరేషన్ ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. రేపటి నుంచి అంటే.. సోమవారం నుంచి టాలీవుడ్‌లో షూటింగ్స్ నిలిపి వేయాలని నిర్ణయించింది. 30 శాతం మేర జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. గత కొంత కాలంగా టాలీవుడ్ కార్మిక సంఘాల ఫెడరేషన్‌కు తెలుగు ఫిలిం చాంబర్‌కు మధ్య జీతాల విషయంలో చర్చలు నడుస్తున్నాయి. ప్రతి మూడేళ్లకు ఒకసారి తమ జీతాలు పెంచాలని కార్మిక సంఘాల ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది. అయితే మూడేళ్ల దాటినా జీతాలు పెంచకపోవడం పట్ల కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ క్రమంలో ఇటీవల తెలుగు ఫిలిం చాంబర్ తో ఆయా సంఘాల ఫెడరేషన్ ప్రతినిధులు పలు దఫాలుగా చర్చలు సైతం జరిపారు. తాము 30 శాతం పెంచలేమని.. కేవలం 7 నుంచి 8 శాతం వరకు మాత్రమే పెంచగలమని వారికి ఫిలిం చాంబర్ ప్రతినిధులు క్లియర్ కట్‌గా స్పష్టం చేశారు. ఫిలిం చాంబర్ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలను కార్మిక సంఘాల ఫెడరేషన్ ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో ఈరోజు తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ హైదరాబాద్‌లో సమావేశమైంది. ఈ సమావేశానికి సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్‌లకు చెందిన కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆగస్ట్ 01వ తేదీ నుంచి తమకు వేతనాలు పెంచి ఇవ్వకుంటే షూటింగ్స్ కు హాజరుకాకూడదని నిర్ణయించారు. మరోవైపు సమాఖ్యలోని కార్మికులు ఎవరూ.. సోమవారం నుంచి సినిమాల షూటింగులు, వెబ్ సిరిస్ తదితర షూటింగ్‌లకు హాజరు కాకూడదంటూ అల్టిమేటం జారీ చేసింది. ఇది తెలుగు భాషా చిత్రాలకే కాకుండా.. హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటున్న ఇతర భాషా చిత్రాలకు సైతం వర్తిస్తుందని కార్మికులకు చెందిన సమాఖ్య ప్రకటించింది. మరోవైపు ఫిలిం చాంబర్, కార్మిక సంఘాల ఫెడరేషన్‌కు మధ్య చర్చ కోసం మధ్యవర్తుల కమిటీని ఏర్పాటు చేశారు. అయితే తాజా నిర్ణయంపై తెలుగు ఫిలిం చాంబర్ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాల్సిందే.

### సర్వే నెంబర్ 186లో రాత్రికి రాత్రే అధికారపార్టీ నాయకుల

# అక్రమ నిర్మాణాలు ,నిర్మించడంపై ఆగ్రహం

- హిందువుల గ్రేవ్ యాడ్‌కు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదయ్
- నిద్రపోతున్న బాచ్ పల్లి రెవెన్యూ అధికారులు





**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 3:(నవభూమి ప్రతినిధి)** హిందూ జనాభా ఉన్న నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో హిందువులకి సర్వేనెంబర్ 186 లో గతంలో మూడున్నర ఎకరాల కేటాయిస్తే 186 లో ల్యాండ్ అవైలబిలిటీ ఉన్నప్పటికీ 1.2 టు ఎకరాలకి ప్రొసీడింగ్స్ ఇచ్చిన స్థానిక ఎమ్మార్వో ఇలా రాత్రికి రాత్రే అక్రమంగా కట్టడాలు వెలుస్తుంటే స్థానిక అధికార పార్టీకి సంబంధించిన నాయకులు మేమున్నామ్ మీ వెనకాల మీరు వేసుకుండి అని అభ్యాసమిస్తున్నారన్నారు. స్థానిక కాలనీలకు సంబంధించిన వారు వారి అండదండలతో కట్టడాలను నిర్మిస్తూ తప్పుడు డాక్యుమెంట్లతో 59వ జీవో కింద రెగ్యులర్ చేసుకుంటున్నారు ప్రాపర్ గా ప్రాపర్టీ టాక్స్ పే చేస్తున్న కాలనీలలో రోడ్లు డ్రైనేజీ నిర్మించలేని మున్సిపల్ కార్పొరేషన్ అక్రమంగా నిర్మిస్తున్న గెలుస్తున్న కాలనీలలో మాత్రం రోడ్లు డ్రైనేజీలు లైటింగ్ కెమెరాలను కూడా నిర్మిస్తున్నారంటే అక్రమం ఎంత సక్రమమవుతుందో తెలుస్తుంది ఇప్పటికైనా స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు ఇలాంటి అక్రమాలకు మద్దతుగా నిలవకుండా ఉండాలని గతంలో హిందువుల కేటాయించిన 3.2 ఎకరాల స్థలాన్ని వెంటనే ప్రొసీడింగ్స్ వచ్చే విధంగా చూస్తేనే రాబోయే ఎలక్షన్లలో హిందువుల ఓట్లు మీకు ఉంటాయి లేదంటే హిందువులకు గ్రేవియాడ్ఏర్పాటుచేయాల్సిందేనన్నానిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు

# ఒక్క చుక్క నీటిని వదులుకోబోం

- రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం
- ఏపీ ప్రభుత్వ కుట్రలు, కుతంత్రాలను అడ్డుకుని తీరుతాం
- బనకచర్ల పాపం ముమ్మాటికి బీఆర్ఎస్‌దే
- పదేళ్లలో చేసిందేం లేదు... తప్పులను సరిదిద్దుతున్నాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 3:** తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన సాగునీటి వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోబోమని, తమకు రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బనకచర్ల పాపం బీఆర్ఎస్ దేనని, ఏపీ ప్రభుత్వం పన్నుతున్న కుట్రలు, కుతంత్రాలను అడ్డుకుని తీరుతామన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ.10 కోట్లతో నిర్మించ తలపెట్టిన 10వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులకు ఆయన ఆదివారం భూమి పూజ చేశారు. 'గతంలో 5.91 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న గోదాంలు రైతులకు అందుబాటులో ఉండేవి. మేం అధికారంలోకొచ్చిన ఏడాదిన్నర వ్యవధిలోనే కొత్తగా 10.75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న గోదాంలను నిర్మించాం. అన్నదాతల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. అందుకే... దేశంలోనే వరిని అత్యధికంగా పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది' అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'ఉమ్మడి ఏపీలో సాగునీటి రంగంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. అందుకే.. సబ్బండ వర్గాలు కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. ఇప్పుడు కూడా మన రాష్ట్రంపై అవే కుట్రలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి... వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి. మన పొరుగు రాష్ట్రం ఏపీ... మన పంట పొలాలు ఎండిపోయేలా అక్రమ ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుడుతోంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడింది' అని చెప్పారు.

'సాగునీటి రంగ అభివృద్ధికి పదేళ్లలో బీఆర్ఎస్ చేసింది శూన్యం. కృష్ణా, గోదావరిపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులే మన పంట పొలాలకు నీళ్లందిస్తున్నాయి. వాళ్ల హయాంలో ఒక్కటంటే ఒక్కటి పనికొచ్చే ప్రాజెక్టును కట్టలేదు. రూ.లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరాకు కూడా నీళ్లందడం లేదు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు మాపై విమర్శలు చేయడం మాని, అసలు విషయాలను తెలుసుకోవాలి' అని సూచించారు. 'అప్పుడు పోలవరం కడుతుంటే చోద్యం చూశారు. బనకచర్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతుంటే పట్టించుకోలేదు. నీళ్లు సముద్రం పాలవుతున్నా పట్టనట్లుగా వ్యవహరించారు. పైగా... అప్పటి ఏపీ పాలకులకు రెడ్ కార్పెట్ తో స్వాగతం పలికి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు.

విభజన చట్టంలో లేకపోయినా ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏపీలో కలుపుతుంటే స్పందించలేదు' అని విమర్శించారు. 'తెలంగాణకు పట్టిన శాపం బీఆర్ ఎస్. గత పదేళ్లలో జరిగిన తప్పులను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నాం. కృష్ణా, గోదావరి నీటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీళ్లందించేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్క దిద్దుతూనే... సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం' అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ల ఛైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యానారాయణ, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.